లక్ష్యం సమస్య మీది..! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపథ్యంలో వెనుకుబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
జనరల్ మేనేజర్, లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్: 7093410700

ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక

లక్ష్యం విలేఖరులు కావలెను లక్ష్యం TV NEWS
లక్ష్యం దిన పత్రిక 13 వసంతాలు పూర్తిచేసుకొని14 వ వసంతంలో అడుగిడిన నేపథ్యంలో " తెలుగు రాష్ట్రాల్లో అపార అభిమానం పొంది ఎందరో పాఠకుల మానస పుత్రికగా వెలుగొందుతున్న లక్ష్యం తెలుగు దిన పత్రికకు"
తెలుగు రాష్ట్రాల్లో జిల్లా వారీగా బ్యూరో ఇంచార్జీలు కావలెను.
లక్ష్యం మాస పత్రికకు & లక్ష్యం టీవీ కి జిల్లావారీగా బ్యూరో ఇంచార్జీలు కావలెను.
ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక
జనరల్ మేనేజర్, లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్: 7093410700

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:1 సంచిక:271 ఆదివారం 24-11-2025 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

# దైవం మానుష రూపేణ అన్నట్టుగా సత్యసాయి సేవలు




- బాబా స్థాపించిన ట్రస్ట్‌తో సేవలకు రూపం
- భారతీయుల మూలం... వసుధైక కుటుంబం దాన్ని నిలబెట్టుకుందాం
- శ్రీసత్యసాయిబాబా శతజయంతి సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- వేడుకలకు ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, మంత్రి నారా లోకేష్, పలువురు ప్రముఖుల హాజరు

**పుట్టపర్తి నుండి లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి, నవంబర్ 23 :** సమాజ సేవ, సమస్యకు పరిష్కారం, ఆధ్యాత్మిక భావన, ప్రశాంత జీవనం, ముక్తిమార్గంతో కోట్ల మంది జీవితాలను శ్రీ సత్యసాయి బాబా ప్రభావితం చేశారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 86 ఏళ్ల పాటు ఈ పవిత్ర నేలపై తన జీవన ప్రయాణాన్ని సాగించి ఆయన సిద్ధాంతాన్ని ప్రపంచానికి అందించి జ్ఞానాన్ని బోధించి సన్మార్గం చూపించారని తెలిపారు. సత్యసాయి బాబా జయంతిని పురస్కరించుకుని ఆదివారం పుట్టపర్తిలో శతజయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌తో కలిసి సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్నారు. అనంతరం ఉత్సవాల్లో పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ....'1926 నవంబర్ 23వ తేదీన భగవాన్ శ్రీ సత్యసాయి ఈ పుణ్యభూమిలో ఒకలక్ష్యం కోసం అవతరించారు. 8 ఏళ్ల వయసు నుంచే ప్రార్థనలు, కీర్తనలు, భజనలతో దైవ చింతన కలిగిన వ్యక్తిగా వ్యవహరించేవారు. 14 ఏళ్ల వయసులోనే సత్యనారాయణరాజుగా ఉన్న పూర్వపు నామాన్ని వదలుకుని సత్యసాయిగా సాక్షాత్కరించారు. దేవుళు ఎక్కడో ఒకచోట అవతరిస్తారు. శ్రీ సతస్యాయి ఈ పుణ్యభూమిని ఎంచుకున్నారు. చిత్రావతి నది ఒడ్డున పుట్టపర్తిని ఆధ్యాత్మికతకు, దైవత్వానికి నిలయంగా మార్చారు. మావన రూపంలో మనం చూసిన దైవమే సత్యసాయి బాబా. సత్యసాయి శత జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకోవడం అందరి అదృష్టం' అని సీఎం చంద్రబాబు అన్నారు.


**ప్రశాంతి నిలయానికి 75 ఏళ్లు**

లవ్ ఆల్, సర్వ్ ఆల్వ్.. హెల్ప్ ఎవర్, హర్ట్ నెవర్ అని సత్యసాయి బోధించారని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింసా సిద్ధాంతాలతో నూతన అధ్యాయం ప్రారంభించారని అన్నారు. '1960లో బాబా స్థాపించిన సత్యసాయి సంస్థలతో సేవలకు రూపం వచ్చింది. విశ్వశాంతి, విశ్వ సౌభాగ్యం, సకల జనుల సంక్షేమాన్ని కోరుకున్నారు. భగవాన్ మనోదర్శనం ద్వారా దేశ విదేశాల నుంచి సంపన్నులు, ప్రముఖులు వచ్చి ఆయన సేవా మార్గాన్ని అనుసరించారు. ఎవరూ పిలవకున్నా వారంతట వారే వచ్చి బాబా సిద్ధాంతాన్ని పాటించారు. డబ్బు, పేరు, పదవి ఉన్నా ఎక్కడా లేని ప్రశాంతత పుట్టపర్తిలో లభిస్తుందని సీఎం చెప్పారు. సత్యసాయి బాబా లేకపోయినా ఆయన నింపిన స్ఫూర్తి ఉంది. ప్రశాంతి నిలయం ఒక ఎనర్జీ సెంటర్. శతజయంతితో పాటు ఈ రోజు మరో విశిష్టత ఉంది. ఈ ప్రశాంతి నిలయం నిర్మించి నేటికి 75 ఏళ్లు. ఆధ్యాత్మిక సంబరాలకు ఈ నిలయం వేదికైంది. భక్తుల బాధలకు, కష్టాలకు పరిష్కారం చూపే నిలయంగా మారింది. మానవ సేవే మాధవ సేవగా భావించే బాబా... సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ద్వారా సేవలు మరింత విస్తరించారు. విద్య నుంచి వైద్యం వరకూ, తాగునీటి నుంచి మానసిక సంతృప్తి వరకూ అందరికీ దక్కేలా చేశారు. దేశ విదేశాల్లో ట్రస్టు ద్వారా సేవలందించారు. 102 సత్యాసాయి పాఠశాలల్లో 60 వేలమంది విద్యార్థులు చదవుకుంటున్నారు.. వారికి ఉచిత విద్య అందిస్తున్నారు. ట్రస్ట్ ఆస్పత్రుల ద్వారా 3 వేల మందికి ప్రతిరోజూ వైద్య సేవలు అందిస్తున్నారు. దాహార్తిని తీర్చడానికి రూ.550 కోట్లతో ఏపీ, తెలంగాణ, తమిళనాడులో 16 వందల గ్రామాల్లో 30 లక్షల మందికి పైగా నీరు అందిస్తున్నారు. చెన్నై డ్రికింగ్ మోడరేజేషన్‌కు రూ.250 కోట్లు ఖర్చు పెట్టారు. సత్యసాయి ట్రస్ట్ 140 దేశాలు, 2 వేల కేంద్రాల్లో విస్తరించింది. సత్యసాయి ఇంటర్నేషన్ ఆర్గనేజేషన్ 10 జోన్లుగా ప్రపంచ దేశాల్లో సాయి సిద్ధాంతాన్ని, సేవలను ముందుకు తీసుకెళ్తోంది. చాలా గర్వపడుతున్నా... సత్యసాయికి ఈ రోజు 7.50 లక్షల మంది సేవా సభ్యులు ఉన్నారు.



రాష్ట్రంలోని వేర్వేరు ప్రమాదాల్లో మృతి చెందిన జనసేన క్రియాశీలక సభ్యులకు పార్టీ తరపున రూ.5 లక్షల ప్రమాద బీమా చెక్కులను తాడేపల్లిలో సంబంధిత కుటుంబాలకు ఆదివారం అందజేసిన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ నాగబాబు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు పాల్గొన్నారు. (అమరావతి, లక్ష్యం ప్రతినిధి)

## అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ కు మాతృవియోగం



**అనకాపల్లి, నవంబర్ 23 (లక్ష్యం ప్రతినిధి) :** అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ కుటుంబంలో విషాదం నెలకొంది. ఆయనకు మాతృవియోగం కలిగింది. సీఎం రమేశ్ తల్లి రత్నమ్మ(82) హైదరాబాదులో కన్నుమూశారు. రత్నమ్మ వృద్ధాప్య సంబంధిత సమస్యలతో తుదిశ్వాస విడిచారు. ఆమె భౌతికకాయాన్ని ప్రత్యేక విమానంలో హైదరాబాద్ నుంచి కడప తరలించనున్నారు. సోమవారం సాయంత్రం వైఎస్సార్ కడప జిల్లా యర్రగుంట్ల మండలం పొట్లదుర్తిలో రత్నమ్మ అంత్యక్రియలు నిర్వహించనున్నారు. సీఎం రమేశ్ కు మాతృవియోగం కలగడంతో పలువురు రాజకీయ ప్రముఖులు, బీజేపీ నాయకులు సంతాపం తెలియజేశారు.




## హైదరాబాద్ మైత్రివనం జంక్షన్లో ఎన్టీఆర్ విగ్రహ ప్రతిష్టాపన...
## ఇచ్చిన హామీ అతి త్వరలో అమలు

## యూపీఎస్సి సివిల్స్‌లో ఎస్సీ ఎస్టీ యువతకు ఉచిత కోచింగ్

- ఈనెల 26న దరఖాస్తుకు చివరి తేదీ
- నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలి
- అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ వి.ప్రసన్న వెంకటేష్




## ఆదివారం దుర్గ గుడికి పోటెత్తిన భక్తులు

- భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు : దుర్గగుడి ఈవో శీనా నాయక్








## "లేబర్ కోడ్స్ దేశ అభివృద్ధికి బాటలు వేసే సంస్కరణలు"
హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

## వచ్చే 3 నెలల్లోగా వారందరికీ పింఛన్లు

**అమరావతి, నవంబర్ 23 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** ఏపీలో కొత్త పింఛన్లపై రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. వైసీపీ హయాంలో అర్హులైన 3 లక్షల మంది టీడీపీ కార్యకర్తలకు పింఛన్లు తొలగించిన విషయం తెలిసిందే. రానున్న 3 నెలల్లో పెన్షన్లు తొలగించిన వారందరికీ పింఛన్లు అందించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. కాగా, ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల కింద వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడే వారికి ప్రభుత్వం ప్రస్తుతం పింఛన్లు అందిస్తోంది. కేటగిరీల వారీగా నెలకు రూ.4 వేల నుంచి రూ.15 వేల వరకూ పెన్షన్లను అందజేస్తోంది.

## అంధ మహిళల టీ20 ప్రపంచకప్ భారత్‌దే

### జట్టుపై అభినందనలు








**నేపాల్, నవంబర్ 23 :** భారత్‌కు చెందిన అంధ మహిళల క్రికెట్ జట్టు టీ-20 ప్రపంచకప్ గెలిచింది. నేపాల్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత్ ఏడు వికెట్ల తేడాతో గెలుపొందింది. అంధ మహిళల క్రికెట్ టీ-20 ప్రపంచ కప్ భారత్ కైవసం అయ్యింది. నేపాల్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత్ ఏడు వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన నేపాల్ 5 వికెట్లు కోల్పోయి 114 పరుగులు చేసింది. నేపాల్ నిర్దేశించిన లక్ష్యాన్ని భారత జట్టు 12 ఓవర్లలోనే మూడు వికెట్లు కోల్పోయి ఛేదించింది. భారత బ్యాటర్లలో పూలా సరెన్ (27 బంతుల్లో 44) రాణించింది. తొలిసారి నిర్వహించిన ఈ టోర్నీలో ఆస్ట్రేలియా, భారత్, పాకిస్థాన్, శ్రీలంక, యూఏఈ, నేపాల్ జట్లు పాల్గొన్నాయి. కాగా, టీ-20 ప్రపంచకప్ సాధించిన జట్టుపై పలువురు ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## కార్మికుడు బలపడితేనే దేశం బలపడుతుంది

- కార్మికుల జీవన ప్రమాణాల పెంపు.. భద్రత.. గౌరవం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది
మంత్రి వాసంశెట్టి సుభాష్




**అమరావతి, నవంబర్ 23 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :** దేశ వ్యాప్తంగా కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు కొత్త కార్మిక కోడ్‌లు చారిత్రాత్మక సంస్కరణలని రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పనాశాఖ మంత్రి మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. కార్మికుల గౌరవం, భద్రత, హక్కుల పరిరక్షణ పట్ల ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని మంత్రి కార్మిక వర్గాలకు హామీ ఇచ్చారు. ఆదివారం తాడేపల్లి లోని తన క్యాంపు కార్యాలయంలో

## నేను రైతును మాత్రమే.. రాజకీయ నేతను కాదు..
### మాజీ వైసీపీ కీలక నేత విజయసాయ రెడ్డి




అమరావతి, నవంబర్ 23 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) : మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఆదివారం తనను గురించి పలు కీలక వ్యాఖ్యలు చేశారు.

## శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి లోకేష్

పుట్టపర్తి, నవంబర్ 23 (లక్ష్యం ప్రతినిధి) : శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో నిర్వహించిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల్లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. పుట్టపర్తిలోని హిల్ వ్యూ స్టేడియంలో జరిగిన ఈ వేడుకల్లో ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ తో పాటు సీఎం చంద్రబాబునాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా మందిరం నుంచి స్వర్ణరథంపై సత్యసాయి ప్రతిమను ఊరేగింపుగా వేదిక వద్దకు తీసుకువచ్చారు. వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ కు నిర్వాహకులు భగవాన్ శ్రీ సత్యసాయి బాబా చిత్రపటాన్ని బహూకరించారు. అంతకుముందు ప్రశాంతి నిలయం సాయి కుల్వంత్ మందిరంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మహాసమాధిని మంత్రి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో



త్రిపుర గవర్నర్ ఎన్.ఇంద్రసేనారెడ్డి, మేఘాలయ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సౌమెన్ సేన్, ఉత్తరాఖండ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గుహనాథన్ నరేందర్, శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్, శ్రీ సత్యసాయి గ్లోబల్ కౌన్సిల్ ఛైర్మన్ కె.చక్రవర్తి, శ్రీ సత్యసాయి సేవా సంస్థ ఆల్ ఇండియా ప్రెసిడెంట్ నిమిష్ పాండ్యాతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## సాయి మందిర్‌లో ఘనంగా వేడుకల కార్యక్రమంలో ఏ పి విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.

**నందిగామ నవంబర్ 23 లక్ష్యం న్యూస్**

స్వామివారి చిత్రపటానికి పూలమాలలు సమర్పించిన ఆమె, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భక్తులతో కలిసి అనుసరించారు. అనంతరం, భక్తులతో కలిసి కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఆధ్యాత్మిక ఉత్సాహంతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్వామివారి జీవిత సేవలను గుర్తుచేసుకుని, భక్తులకు ప్రేరణాత్మక మాటలు బోధించారు.

2లో

## నెల్లూరు మేయర్ పై అవిశ్వాసానికి ఆమోదం




## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన మంత్రి కందుల దుర్గేష్

పుట్టపర్తి, నవంబర్ 23 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) : భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా పుట్టపర్తి విచ్చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి మంత్రి కందుల దుర్గేష్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇరువురూ ఆత్మీయంగా పలకరించుకున్నారు. అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత వైభవోపేతంగా పుట్టపర్తి లోని



# దైవం మానుష రూపేణ అన్నట్టుగా సత్యసాయి సేవలు







(మొదటిపేజీ తరువాయి )

బాబా సేవలను వివరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్సవాలు నిర్వహిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం కూడా అధికారికంగా నిర్వహిస్తున్నందుకు ఆ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డిని అభినందిస్తున్నా. సత్యసాయి సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు బాబా అందరినీ ఇక్కడికి రప్పించారు. వేడుకలకు హాజరైన ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నా. వసుధైక కుటుంబం భారతీయులకు మూలం. సత్యసాయి బోధనల ద్వారా దాన్ని నిలబెట్టుకుందాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

# కార్మికుడు బలపడితేనే

## దేశం బలపడుతుంది

(మొదటిపేజీ తరువాయి )

మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అమలు చేయబోయే చట్టాలకు సంబంధించిన అనేక అంశాలను వివరించారు.

**సామాజిక భద్రత కోడ్ – 2020**

సామాజిక భద్రత రంగంలో తొమ్మిది చట్టాలను ఏకీకరించి కొత్త కోడ్ తెచ్చామని, ముఖ్యంగా అసంఘటిత రంగం, గిగ్ %d% ప్లాట్‌ఫామ్ వర్కర్లకు మొదటిసారిగా సోషల్ సెక్యూరిటీ ప్రయోజనాలు అందుతున్నాయని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా నేషనల్ మరియు స్టేట్ సోషల్ సెక్యూరిటీ బోర్డులు ఏర్పాటు చేసి, సోషల్ సెక్యూరిటీ ఫండ్ సృష్టించామని వివరించారు. ఈపీఎఫ్, ఈఎస్ఐసీ ప్రయోజనాలను అన్ని రంగాలకు విస్తరించాం. తల్లి, తండ్రి, భార్య, పిల్లలు మాత్రమే కాకుండా అత్త%-%మామలు కూడా ఈఎస్ఐసీ వైద్య సేవలను పొందగలరు. ఫ్యాక్టరీ నుండి ఇంటికి వెళ్తున్న సమయంలో ప్రమాదం జరిగినా ఈఎస్ఐసీ పూర్తి ప్రయోజనాలు వర్తిస్తాయి. మహిళ ఉద్యోగులకు 26 వారాల మాతృత్వ సెలవులు, అవసరమైతే వర్క్ ఫ్రం హోం సౌకర్యం ఉంచామని తెలిపారు.

**పారిశ్రామిక వివాదాల కోడ్ – 2020**

51% సభ్యత్వం ఉన్న ట్రేడ్ యూనియన్‌కి చట్టబద్ధ గుర్తింపు ఇస్తున్నామని మంత్రి వాసంశెట్టి శ్రీనివాస్ వెల్లడించారు. ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయీలకు కూడా శాశ్వత ఉద్యోగుల మాదిరిగానే అన్ని ప్రయోజనాలు వర్తిస్తాయని స్పష్టం చేశారు. ఉద్యోగం కోల్పోయిన వారికి వర్కర్ రీ–స్కిల్లింగ్ ఫండ్ ద్వారా 15 రోజుల వేతనం అందిస్తామని తెలిపారు. 300 మందికి పైగా ఉద్యోగులు ఉన్న సంస్థల్లో తొలగింపుకు రాష్ట్ర ప్రభుత్వ అనుమతి తప్పనిసరి.

**వేతనాల పై కోడ్ – 2019**

కనీస వేతనం కన్నా తక్కువ చెల్లించే అవకాశాన్ని పూర్తిగా నిరోధించామని, ఓవర్‌టైమ్‌కు రెట్టింపు వేతనం తప్పనిసరి చేస్తూ...పురుష%-%మహిళలకు సమాన వేతనం, లింగ వివక్షకు స్వస్తిపలికామని మంత్రి శ్రీనివాస్ వెల్లడించారు. వేతనాలు సకాలంలో చెల్లించడం చట్టబద్ధ బాధ్యత అని తెలిపారు.

**ఆక్యుపేషనల్ సేఫ్టీ, హెల్త్ %d% వర్కింగ్ కండిషన్స్ కోడ్ – 2020**

ప్రతి ఉద్యోగికి వార్షిక హెల్త్ చెకప్, అపాయింట్‌మెంట్ లెటర్, పెద్ద సంస్థల్లో సేఫ్టీ కమిటీలు తప్పనిసరి చేశారు. వలస కార్మికులకు జర్నీ అలవెన్స్ %d% పీడీఎస్ పోర్టబిలిటీ అందుబాటులో ఉంది. డిజిటల్ మీడియా, డబ్బింగ్ ఆర్టిస్టులు కూడా కార్మిక రక్షణ పరిధిలోకి వస్తారు.మహిళలకు రాత్రిపూట పనికి భద్రతా చర్యలతో అనుమతి, పని అనంతరం ఇంటి వరకు భద్రతగా చేర్చే బాధ్యత యాజమాన్యంపై.ముఖ్యంగా కార్మికుడి ఇష్ట ప్రకారం 8 గంటలు లేదా 10 గంటల పని చేయవచ్చు అని తెలిపారు. 50 మందికి పైగా ఉద్యోగులు ఉన్న సంస్థల్లో శిశు సంరక్షణ కేంద్రం తప్పనిసరి. అలాగే కార్మికుడు బలపడితే దేశం బలపడుతుంది. కార్మికుల జీవన ప్రమాణాల పెంపు కోసం, భద్రత కోసం, గౌరవం కోసం ఈ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి వాసంశెట్టి శ్రీనివాస్ తెలిపారు.

# నేను రైతును మాత్రమే..రాజకీయ నేతను కాదు..

## మాజీ వైసీపీ కీలక నేత విజయసాయ రెడ్డి

(మొదటిపేజీ తరువాయి )

తాజా పరిస్థితులపై ఆయన ఘాటుగా స్పందించారు. చాలా మంది నాపై సెటైర్లు వేస్తున్నారు, ఎవరు ఎన్ని అనుకున్నా నేను ప్రస్తుతం రైతును మాత్రమే, ప్రస్తుతానికి రాజకీయ పార్టీ పెట్టే ఆలోచన నాకు లేదు, ఏ పార్టీలో చేరే ఆలోచన కూడా నాకు లేదని ఆయన తెల్చి చెప్పారు విజయసాయిరెడ్డి., నాకు ఏ పార్టీ నుంచి కూడా పిలుపు రాలేదు, పవన్ కల్యాణ్‌తో 20 ఏళ్ల స్నేహం ఉంది, పవన్‌ను నేను ఎప్పుడూ విమర్శించలేదు, జీవితంలో కూడా ఎప్పుడు విమర్శించనని విజయసాయిరెడ్డి వ్యాఖ్యానించడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది. నాపై ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా నేను ఎవరికీ లొంగలేదు, జగన్ చుట్టూ ఉన్న కోటరీ ఆయనను డైవర్ట్ చేస్తోంది, నిబద్ధతలేని వారి మాటలు వినొద్దని జగన్‌కు ఇప్పటికీ సూచిస్తున్నానని విజయసాయిరెడ్డి అన్నారు.

# నెల్లూరు మేయర్ పై అవిశ్వాసానికి ఆమోదం

(మొదటిపేజీ తరువాయి )

- మంత్రి నారాయణ, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి నిర్ణయం –54 డివిజన్లు 71 పెంపుకు నిర్ణయం
- రెండు మూడు రోజుల్లోనే ప్రక్రియకు శ్రీకారం –మరో ఎనిమిది మంది కో ఆప్షన్ సభ్యులు
- అవిశ్వాసానికి పూర్తిస్థాయిలో టిడిపికి మెజారిటీ

నెల్లూరు, నవంబర్ 23 (లక్ష్యం ప్రతినిధి) : నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆశీస్సులతో ఎంపికై అనంతరం వైయస్సార్ కాంగ్రెస్ బాట పట్టిన మేయర్ పొట్లూరి స్రవంతిని అవిశ్వాసంతో దించి వేసేందుకు రంగం సిద్ధమైంది. గత సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి జిల్లాలో చావు దెబ్బ తగలడంతో మేయర్ కొంతకాలం తటస్థంగా ఉన్నట్టు నటించారు. అనంతరం ఇటీవల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలకు బహిరంగంగా మద్దతు తెలపడంతో ఆమెను ఇక మేయర్ స్థానంలో కొనసాగనివ్వవద్దని తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు నిర్ణయించారు. అందుకు అనుకూలంగా రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ నెల్లూరు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తదితరులు మేయర్ పై అవిశ్వాసానికి ఆమోదముద్రవేశారు. ఈ మేరకు మంత్రి క్యాంప్ కార్యాలయంలో నెల్లూరు సిటీ రూరల్ కార్పొరేటర్లతో సమావేశం ఆహ్లాదకరమైన వాతావరణంలో సాగింది. ఇప్పటికే కార్పొరేషన్ లో తెలుగుదేశం పార్టీకి పూర్తి మెజారిటీ ఉంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు నామ్ మాత్రం గాని కార్పొరేషన్ లో ఉన్నారు దీంతో ఎప్పుడు అవిశ్వాస తీర్మానం పెట్టిన నెగ్గె అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. తర్వాత మేయర్ ఎవరు అనే అంశంపై చర్చలు సాగుతున్నాయి. కార్పొరేషన్ పరిధిలో ఇప్పటివరకు 54 డివిజన్లు ఉండగా వీటిని 71 డివిజన్లు చేసేందుకు ప్రాథమికంగా విస్తరణ సరిహద్దులు కూడా నిర్ణయించారు. కేవలం రెండు మూడు రోజుల్లో ఈ ప్రక్రియకు శ్రీకారం చుట్టనున్నారు. కార్పొరేషన్ లో డివిజన్లో పెరగడంతో రాజకీయ ఆశావాహులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అంధ మహిళల టీ20 ప్రపంచకప్ భారత్‌దే

(మొదటిపేజీ తరువాయి )

**భారత జట్టు గెలుపుపై మంత్రి డోలా హర్షం**
**జట్టు విజయంలో విశాఖ ప్రభుత్వ బాలికల అంధుల రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థిని కరుణ కుమారి కీలక పాత్ర**
**కరుణ కుమారి ప్రతిభ రాష్ట్రానికే గర్వకారణం**
**మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

అమరావతి, నవంబర్ 23 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) : అంధుల మహిళా టీ20 వరల్డ్ కప్‌లో భారత జట్టు గెలుపుపై రాష్ట్ర దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ... ఫైనల్‌లో నేపాల్‌పై అద్భుత విజయం సాధించిన భారత జట్టుకు శుభాకాంక్షలు తెలిపారు. జట్టు సభ్యుల సమిష్టి కృషి, అకుంఠిత దీక్ష, పట్టుదలతో విజయం సాధించారు. ఈ మ్యాచ్ లో 42 పరుగులతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన విశాఖలోని ప్రభుత్వ బాలికల అంధుల రెసిడెన్షియల్ పాఠశాల 10వ తరగతి విద్యార్థిని పంగి కరుణ కుమారికి మనస్ఫూర్తిగా ప్రత్యేక అభినందనలు. కరుణ కుమారికి సహకరించిన పాఠశాల సిబ్బందికి అభినందనలు. కరుణ కుమారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున క్రికెట్లో ప్రత్యేక శిక్షణ ఇప్పించి అన్ని విధాల ప్రోత్సహించాం. ఈ మ్యాచ్ లో కరుణకుమారి చూపిన ప్రతిభ రాష్ట్రానికే గర్వకారణం. విభిన్న ప్రతిభావంతుల ప్రతిభను గుర్తించి వారికి అన్ని విధాల కూటమి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందనేదానికి ఇదే నిదర్శమని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. అంధ మహిళల క్రికెట్ టీం విజయంపై మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అభినందనలు : అంధుల మహిళా టీ20 వరల్డ్ కప్‌లో భారత్ గెలుపుపై జట్టు సభ్యులకు మంత్రి మండిపల్లి మంత్రి రాంప్రసాద్ రెడ్డి అభినందరలు తెలిపారు. ఫైనల్‌లో నేపాల్‌పై అద్భుత విజయంతో జయకేతనం ఎగురవేసిన టీం ఇండియాకు శుభాకాంక్షలు. మహిళల అసాధారణ ప్రతిభ దేశానికి గర్వకారణం నిలిచిందన్నారు. ప్రతికూలతలను జయించి చరిత్ర సృష్టించిన భారత మహిళా జట్టు పోరాటపటిమ, సామర్థ్యం అందరికి ఆదర్శమ ని మంత్రి రాంప్రసాద్ రెడ్డి కొనయాడారు. అంధుల మహిళల టీ20 ప్రపంచ కప్ విజయం యువతకు స్ఫూర్తి, క్రీడల్లో దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పారని ప్రశంసల వర్షం కురిపించారు. రాష్ట్ర ప్రభుత్వం పారా గేమ్స్‌తో పాటు బధిరుల స్పోర్ట్స్ ను మరింత ప్రోత్సహించేందుకు శ్రద్ధ వహిస్తుందని వెల్లడించారు.

# "లేబర్ కోడ్స్ దేశ అభివృద్ధికి బాటలు వేసే సంస్కరణలు"హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

(మొదటిపేజీ తరువాయి )

హైదరాబాద్, నవంబర్ 23 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) : దేశంలోని కార్మిక చట్టాల చరిత్రలో ఒక గొప్ప సంస్కరణగా నిలిచింది మోదీ ప్రభుత్వ లేబర్ కోడ్స్. గతంలో ఉన్న 29 కార్మిక చట్టాలను కుదించి 4 ప్రధాన లేబర్ కోడ్స్‌గా రూపొందించడం ద్వారా సరళత, పారదర్శకత, సమర్థత, కార్మికుల సంక్షేమ దృష్ట్యా తీసుకున్న కీలక నిర్ణయం అని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అభిప్రాయపడ్డారు. లేబర్ కోడ్స్ ద్వారా కార్మికులకు అనేక కీలక మార్పులు జరగనున్నాయని ఆయన వెల్లడించారు. సాంఘిక భద్రత అందరికీ %-% అసంఘటిత రంగం, గిగ్ వర్కర్లు, ప్లాట్‌ఫార్మ్ వర్కర్లు వంటి వర్గాలు కూడా రక్షణ పొందేలా మారిందన్నారు. వేతనాల్లో పారదర్శకత, సమయానుకూల సవరణలు, కార్మికుల జీవన ప్రమాణం మెరుగుపడే దిశగా మార్పులు చేశారని స్పష్టం చేశారు. మహిళా కార్మికుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం, సురక్షితమైన కార్యాలయ వాతావరణం, గౌరవప్రదమైన పని పరిస్థితులు కల్పించేందుకు నిబంధనలు తోడ్పడతాయని బండారు దత్తాత్రేయ స్పష్టం చేశారు. పరిశ్రమలకు సరళీకృత విధానాలు %-% పెట్టుబడులు, ఉత్పత్తి, ఉద్యోగ అవకాశాలు పెరిగేలా వ్యవస్థను రూపొందించారని, వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం తదితర అంశాలు ఈ కోడ్ ద్వారా మెరుగైన పద్ధతి లో అమల్లోకి వచ్చిందన్నారు. తాను 2017లో కేంద్ర కార్మిక %d% ఉపాధి శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఈ సంస్కరణల రూపు రేఖలు సిద్ధమయ్యాయని ఆయన గుర్తు చేసుకున్నారు." ఈ లేబర్ కోడ్స్‌ను రూపొందించడం లో ప్రధాని నరేంద్ర మోదీ గారు ముందుండి మార్గనిర్దేశం చేశారు. నాకు బాధ్యత ఇచ్చి, ముందుండి నడిపించారని, ఈ సంస్కరణల్లో నేను భాగస్వామిగా ఉండటం నా జీవితంలో ఒక గొప్ప గౌరవం" అంటూ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. "చట్టాలు కాగితం మీద మాత్రమే కాకుండా %-% కార్మికుల జీవితాలలో మార్పు తెచ్చేలా అమలు కావాలి" అని ఆయన అన్నారు. దీనికై ఆయా చట్టాల అమలుకు ప్రత్యేక, పటిష్ట యంత్రాంగం ఉండాలని ఆయన అభిలషించారు. "ఈ సంస్కరణలను రాజకీయ పరంగా కాకుండా, దేశ సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోణంలో చూడటం అత్యవసరమని, భవిష్యత్ తరాలకు మద్దతు ఇస్తున్న మార్గదర్శక చట్టాలివి" అని హర్యానా మాజీ గరవ్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు.

# యూపీఎస్సి సివిల్స్‌లో ఎస్సీ ఎస్టీ యువతకు ఉచిత కోచింగ్

(మొదటిపేజీ తరువాయి )

అమరావతి, నవంబర్, 23

(లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) :

ఎస్సీ,ఎస్టీ నిరుద్యోగ యువతకు యూపీఎస్సీ సివిల్స్ ఉచిత శిక్షణ ఇస్తున్నామని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఐఎఎస్ వి.ప్రసన్న వెంకటేష్ ఆదివారం నాడు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలోని 340 మంది నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ యువతకు యూపీఎస్సి సివిల్స్ ప్రిలిమినరీ ఎగ్జామ్ కి ఉచిత శిక్షణ ఇవ్వనున్నాం. విజయవాడ,విశాఖపట్నం, తిరుపతి డా.బి.ఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిళ్లలో ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. 4 నెలల శిక్షణా కాలంలో అభ్యర్థులకు ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తాం. ఈ నెల 13 నుంచి 26 వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరించబడతాయి. దరఖాస్తుకు మరో మూడు రోజులలే మిగిలి ఉన్నందున అభ్యర్థులు త్వరగా చేసుకోవాలి. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 30.11.2025 న స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయిస్తాం. మహిళలకు 33 శాతం సీట్లు కేటాయిస్తాం. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి, మరిన్ని వివరాలకు %https://apstudycircle.apcfss.in% వెబ్ సైట్ ని సంప్రదించాలని అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ వి.ప్రసన్న వెంకటేష్ తెలిపారు.

# ఆదివారం దుర్గ గుడికి పోటెత్తిన భక్తులు

(మొదటిపేజీ తరువాయి )

విజయవాడ, నవంబర్ 23 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) : విజయవాడలోని శ్రీదుర్గా మల్లేశ్వరస్వామివారి ఆలయంలో కోలువుతీరిన అమ్మవారి దర్శనానికి ఆదివారం వేకువ జాము నుంచి భక్తులు పెద్ద ఎత్తున కొండపైకి తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తుల కోసం త్రాగునీటి సదుపాయంతో పాటు దివ్యాంగులు వృద్ధుల కోసం ఓమ్ టర్నింగ్ వద్ద నుంచి ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసిన ఈవో. అంతరాలయ దర్శనం భక్తులకు పూర్తిగా అందుబాటులో తీసుకువచ్చి దుర్గగుడి ఈవో శీనా నాయక్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. వారాంతపు సెలవు ఆదివారం కావడంతో విజయవాడ ఇంద్రకీలాద్రిపై వేంచేసిన దుర్గ గుడికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్ మహా మండపం దిగువ ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయంలో భక్తుల రద్దీ దృష్ట్యా అధికారులు ప్రధానంగా ఈవో శీనా నాయక్ ఆలయ ఉద్యోగులతో సమన్వయం చేసుకొని ఎప్పటికప్పుడు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని తగు చర్యలు చేపట్టారు.

**క్షేత్రస్థాయి పర్యవేక్షణ**

ఈ.వో శీ నా నాయక్ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు, రద్దీ అత్యధికంగా ఉన్న సమయంలో, స్వయంగా భక్తుల మధ్య ఉండి, మైక్ ద్వారా సిబ్బందికి నేరుగా ఆదేశాలు జారీ చేస్తూ, దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

**క్రమబద్ధీకరించిన రవాణా**

కొండపైకి వచ్చే అన్ని వి.ఐ.పి. వాహనాలను ఓం టర్నింగ్ వద్ద నిలిపివేసి, అక్కడి నుండి వృద్ధులు వి.ఐ.పి. భక్తుల కోసం ప్రత్యేకంగా బ్యాటరీ వాహనాలను ఏర్పాటు చేసి కొండపైకి తీసుకువచ్చారు.

**ప్రత్యేక విధులు**

ఆలయ ప్రాంగణం, ఘాట్ రోడ్ కనకదుర్గ నగర్ ప్రాంతాలలో సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించి, ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టారు. ఈ.వో. సమర్థవంతమైన ప్రణాళిక కారణంగా, భక్తులు అంతరాలయ దర్శనాన్ని నిలిపివేయకుండానే, అమ్మవారిని సాఫీగా దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు సిబ్బంది సమష్టి కృషితో, ఆదివారం సెలవుదినం రోజున అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు సంతృప్తికరమైన దర్శనం కల్పించడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారు. దేవస్థానం భక్తుల సౌకర్యార్థం నిరంతరం కృషి, సిబ్బంది సహకారం భక్తులకు మంచి చేసేలా చేస్తోందని ఈ.వో. శీనా నాయక్ తెలిపారు.

# హైదరాబాద్ మైత్రివనం జంక్షన్లో ఎన్టీఆర్ విగ్రహ ప్రతిష్టాపన...

(మొదటిపేజీ తరువాయి )

హైదరాబాద్, నవంబర్ 23 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) : హైదరాబాద్ జూబిలీ హిల్స్ ఉప ఎన్నికలకు ముందు తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అమీర్ పేట మైత్రివనం కూడలిలో తెలుగువారి కీర్తి పతాకను విశ్వవ్యాప్తంగా రెప రెపలాడించిన నటరత్న, విశ్వవిఖ్యాత నట సార్వభౌమ, పద్మశ్రీ స్వర్గీయ డా:నందమూరి తారక రామారావు విగ్రహ ప్రతిష్టాపన హామీ త్వరలో నెరవేరనుంది. ఈ దిశగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి నూతనంగా ఎన్నికైన శాసనసభ్యులు నవీన్ యాదవ్ ఆదివారం నియోజకవర్గంలోని కాలనీవాసులు పెద్దలతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి వారి సలహాలు, సూచనలు స్వీకరించిన తదనంతరం వారందరితోనూ కలిసి మైత్రివనం జంక్షన్ వరకు పాదయాత్రగా వెళ్లి విగ్రహ ప్రతిష్టాపన కోసం స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు నవీన్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ స్థానిక ప్రజలు ఇచ్చిన సలహాలను, సూచనలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి రానున్న జనవరి 18వ తేదీ స్వర్గీయ ఎన్టీఆర్ గారి వర్ధంతి సందర్భంగా వారి విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించే దిశగా కృత నిశ్చయంతో ప్రయత్నం చేస్తానని పేర్కొన్నారు. ఎన్టీఆర్ విగ్రహ స్థాపన విషయంలో చొరవ చూపి స్థానిక ప్రజలు, అభిమానులతో సమావేశం ఏర్పాటు చేసి, స్థల పరిశీలన చేసినందుకు శాసనసభ్యులు నవీన్ యాదవ్‌కు స్థానిక నేతలు, ప్రజలు అభినందనలు తెలియచేశారు.

# సాయి మందిర్‌లో ఘనంగా వేడుకల కార్యక్రమంలో

## ఏ పి విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.

(మొదటిపేజీ తరువాయి )

"స్వామివారి మధురమైన మాటలు 'సేవ చేయండి, సేవ్ చేస్తాను' సమాజ శ్రేయస్సుకు ఎంతో ఉపయోగకరమైనవి. ఈ సందేశాలు మనల్ని మానవత్వం, సేవా భావనలతో ముందుకు నడిపిస్తాయి. సత్యసాయి సేవలు మన ప్రదేశంలో ఆధ్యాత్మికత, సామాజిక సంక్షేమానికి మార్గదర్శకాలుగా నిలుస్తాయి" అని ఆమె చెప్పారు. కార్యక్రమం ముగింపున, భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్న వితరణ కార్యక్రమంలో కూడా ఎమ్మెల్యే సౌమ్య చురుకుగా పాల్గొన్నారు. నందిగామ పట్టణంలోని గీతా మందిర్ మరియు గాంధీ సెంటర్‌లలో జరిగిన ఈ వితరణ కార్యక్రమంలో వేలాది మంది భక్తులకు అన్నం, ప్రసాదాలు పంపిణీ చేశారు. స్థానిక సాయి భక్తులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ అవకాశంలో స్వామివారి జీవిత ఆచరణలు, సేవా మార్గాల గురించి చర్చలు జరిగి, భక్తులలో ఆధ్యాత్మిక ఉత్సాహం మరింత పెరిగింది.నందిగామలో సత్యసాయి భక్తి సమాజం ఈ వేడుకలను భవ్యంగా నిర్వహించడంతో పట్టణం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయింది. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నత్వం స్థానిక ప్రజలలో మరింత ఆకర్షణ కలిగించడమే కాక, స్వామివారి సందేశాలు సమాజంలో వ్యాప్తి చెందేలా ప్రోత్సహించడం జరిగినది. కార్యక్రమంలో భగవాన్ శ్రీ సత్యసాయి సేవా కమిటీ సభ్యులు, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి,భక్తులు,మహిళలు,కూటమి నేతలు,స్థానిక ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన మంత్రి కందుల దుర్గేష్

(మొదటిపేజీ తరువాయి )

హిల్ వ్యూ ఆడిటోరియంలో నిర్వహించిన బాబా శతజయంతి వేడుకల్లో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ఈ సందర్భంగా ప్రపంచ మానవాళికి సత్య సాయి బాబా బోధించిన ప్రవచనాలను, ఆయన గత స్మృతులను స్మరించుకున్నారు. బాబా సూచించిన ఆధ్యాత్మికత, శాంతి సందేశాలను, సామాజిక సేవలను గుర్తు చేసుకున్నారు. తాను ఈ శతజయంతి ఉత్సవంలో భాగస్వామిని కావడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. సేవకు ప్రతిరూపంగా భగవాన్ శ్రీ సత్య సాయి బాబాను అభివర్ణించారు. ప్రపంచ శాంతికి పాటు పడదామని పిలుపునిచ్చారు. ఈ శతజయంతి వేడుకలకు ప్రభుత్వం ఏర్పాటుచేసిన కమిటీలో సభ్యుడైన మంత్రి కందుల దుర్గేష్ గత నాలుగు రోజులుగా ఉత్సవ ఏర్పాట్లను దగ్గరుండి స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పలువురు అతిథులకు ఘన స్వాగతం పలికారు. ప్రభుత్వం తనకు కేటాయించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించారు.

# దివిసీమ ఆత్మబంధువు సత్యసాయిబాబా



● ఉప్పెన బాధితులకు సత్యసాయి సేవలు స్మరించుకున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

● ఎంవీ కృష్ణారావు విగ్రహం వద్ద సత్యసాయిబాబా శత వర్ష జన్మదిన వేడుకలు

**అవనిగడ్డ: నవంబర్ 23 లక్ష్యం న్యూస్**

దివిసీమ ఆత్మబంధువు సత్యసాయి బాబా అని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆదివారం అవనిగడ్డ వంతెన సెంటరులో పుట్టపర్తి సత్యసాయి బాబా శత వర్ష జన్మదిన వేడుకలు, స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించారు. సత్యసాయిబాబా చిత్రపటానికి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కృష్ణారావు విగ్రహానికి ఘంటసాల మండలం వేములపల్లి గ్రామం నుంచి తెలుగు యువత నాయకులు పాటిబండ్ల నరేష్, గ్రామ టీడీపీ కార్యదర్శి మాతంగి సతీష్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 1977 దివిసీమ ఉప్పెన తుఫాన్ మానవ జీవితాన్ని శవాల గుట్టలుగా మార్చిన భయానక వాతావరణంలో బతుకు అడుగడుగునా తడబడే పరిస్థితిలో ముందుకు వచ్చి నిలిచిన మానవతా మూర్తుల్లో సత్య సాయి సేవాదళం పాత్ర మరువలేనిదన్నారు. నవంబర్ 19న ఉప్పెన వచ్చిన విషయాన్ని తెలుసుకున్న సత్యసాయిబాబా నవంబర్ 20 - 23 తేదీల్లో తన జన్మదిన వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన సత్య సాయి సేవా సంస్థల అఖిల భారత సమావేశాన్ని మానుకుని దివిసీమ విపత్తులో సజీవులకు సేవలు అందించటం అందరి ధర్మం అని పిలుపునిచ్చి, తన సేవా దళంతో దివిసీమకు వచ్చి సేవలు చేసిన సేవామూర్తి సత్యసాయి అని తెలిపారు. మాజేరు, గుండుపాలెం, బర్రంకుల గ్రామాల్లో సత్యసాయి సేవాదళం సభ్యులు సేవలు చేశారన్నారు. బర్రంకుల శిబిరంలో ప్రతిరోజూ ఏడు గ్రామాలకు చెందిన 1,500 మందికి అన్నపానీయాలు అందించారని తెలిపారు. అడవుల దీవిలో తాత్కాలిక షెడ్డులు వేసి ఐదు వేల మందికి ఆశ్రమం, భోజనం, వైద్యం అందించారని తెలిపారు. సముద్రతీర గ్రామాల్లో కలరా తదితర వ్యాధులు వ్యాపించకుండా టీకాలు వేయించటంతో పాటు, సొర్లగొందిలో వెయ్యి మందికి భోజనాలు, పిల్లలకు పాలు ఇచ్చేవారన్నారు. మూలపాలెం, దిండి గ్రామాల్లోను సేవాదళం సభ్యులు సేవలు చేశారని తెలిపారు. బాధితుల ఆకలి, ఆరోగ్య సమస్యలు తీర్చటంతో పాటు నూతన వస్త్రాలు, వంట పాత్రలు, బియ్యం, నిత్యావసర సరుకులు అందచేశారని తెలిపారు. బర్రంకుల ఎస్సీ కాలనీలో యుద్ధప్రాతిపదికన నెల రోజుల్లో అరవై ఇళ్ళు నిర్మించి డిసెంబర్ 22వ తేదీ ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామంలో సామాజిక రక్షిత భవనం కూడా నిర్మించినట్లు తెలిపారు. సత్యసాయి సేవాగుణ పరిమళాలతో ఉప్పెన బాధితులకు ఉపశమనం కలిగిందన్నారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచిపెట్టారు. సత్యసాయిబాబాతో మండలి వెంకట కృష్ణారావుకు ఉన్న అనుబంధం, బాబాతో తనకున్న పరిచయం ఎమ్మెల్యే గుర్తు చేసుకున్నారు. బాబా దయార్థ్ర హృదయం గురించి వివరించారు.కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, సత్య సాయిబాబా సేవా సమితి ప్రతినిధులు రుషికేశ్వర్, సనకా నాగ మునేశ్వరరావు, బావిశెట్టి లక్ష్మణరావు, అరవా రామ్మోహనరావు, రఘువీర్, పార్వతి, లక్ష్మి, వేములపల్లి గ్రామం నుంచి టీడీపీ నాయకులు కొడాలి నాగరాజు, గోపి, కైలా మహేష్, దాసి మహేష్, కైలా వెంకటేశ్వరరావు సత్య సాయి, కృష్ణారావు విగ్రహానికి నివాళులు అర్పించారు.మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం, మండలి అభిమానుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, పీఏసీఎస్ చైర్మన్లు యలవర్తి చిన్నా, మాదివాడ రత్నారావు, యర్రంశెట్టి సుబ్బారావు, గాంధీ క్షేత్రం మత్తి శ్రీనివాసరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మానేపల్లి కోటయ్య, ప్రముఖ న్యాయవాది బొప్పన వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, ఎంపీటీసీ మేకా బంగారుబాబు, టీసీ అధ్యక్షుడు రేపల్లె రవీంద్ర, ఉప సర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, కూటమి నాయకులు బచ్చు శ్రీహరి, బండే రాఘవ, ఘంటసాల రాజమోహనరావు (కన్నయ్య), అన్నపరెడ్డి వెంకటస్వామి, దేగల రాఘవ, బాలు శ్రీనివాస్, చెన్ను గాంధీ, చెన్ను బాబూరావు, మండలి రామ్మోహనరావు, విశ్వనాథపల్లి పాప, ఆకుల సీతామహాలక్ష్మి, మత్తి శివపార్వతి, బడే సుబ్బారావు, షేక్ బాబావలీ, గుగ్గిలం శ్యాం కుమార్, వాహేదుల్లా, గుడివాక నరహరి, బచ్చు ఆదినారాయణ, దామెర్ల సతీష్, యాసం శ్రీరాములు, మెగావత్ గోపి, ముళ్లపూడి శ్రీను, మైలా హరిబాబు, చిట్టూర్పు నుంచి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయండి.



**గుంటూరు నవంబర్ 23( లక్ష్యం న్యూస్ )**

పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్లుగా మార్చడాన్ని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి కోట మాల్యాద్రి వ్యతిరేకించారు.గుంటూరు నగరంలోని గుజ్జనగుండ్ల సానిటరీ డివిజన్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులతో నిరసన వ్యక్తం చేశారు.ఈ నాలుగు లేబర్ కోడ్ల వల్ల ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలు పెంచడం జరిగిందని అదేవిధంగా ఈఎస్ఐ, పీఎఫ్, ఈఎస్ఐ పథకాలు వర్తించమని కార్మికుల కష్టాన్ని కార్పొరేట్ శక్తులైన ఆదాని అమ్మ నేలకు కట్టబెట్టడాన్ని కేంద్ర ప్రభుత్వం చూస్తుందని ఆయన మండిపడ్డారు.తక్షణమే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోసం నవంబర్ 26వ తేదీన జరుగు నిరసన కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనబోతున్నారని, ఈ నిరసన కార్యక్రమానికి మున్సిపల్ యూనియన్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని మాల్యాద్రి పేర్కొన్నారు.

# చందు జనార్ధన్ నాయకత్వంలో కాపు జేఏసీ వనభోజనాలు ఘన విజయం

## పోటెత్తిన జనం,10 వేలకు పైగా హాజరు
## ఒకే వేదికపై రాష్ట్ర కాపు పెద్దలు



**మంగళగిరి నవంబర్ 23 (లక్ష్యం న్యూస్)**

కాపు జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు చందు జనార్ధన్ గారి నాయకత్వంలో ఆదివారం నిర్వహించిన వనభోజనాలకు జనం పోటెత్తారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించగా.. భరతనాట్యం, సంగీతం వంటి కళారూపాలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. కాపు జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు చందు జనార్దన్ మాట్లాడుతూ కాపు, బలిజ, తెలగ, తూర్పు కాపు, ఒంటరి, మున్నూరు కాపులు ఒక్కటై కాపు హక్కులు పరిరక్షించుకునే సమయం ఆసన్నమైందని.. ఆ దిశగా కాపు జేఏసీ సక్సెస్ అయిందని అన్నారు.కాపు తెలగ బలిజ ఒంటరి కులాలకు ప్రత్యేక బీసీ రిజర్వేషన్ కల్పించాలని, రాష్ట్రం లో కాపు వర్గాలపై జరిగే దాడులను అరికట్టాలని,కృష్ణా జిల్లాకు స్వర్గీయ వంగవీటి మోహనరంగా గారి నామకరణం చెయ్యాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాపు కార్పొరేషన్ కు ప్రతి సంవత్సరం 3000 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని ఇచ్చిన హామీ మేరకు రెండు ఎకరాల్లో కాపు భవనాల నిర్మాణాలు పూర్తి చేయాలని అన్నారు.కూటమి ప్రభుత్వం కాపులకు దామాషా ప్రకారం రాజకీయ,నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత నివ్వాలని..కాపు ఉద్యోగస్తులకు పోలీస్,రెవిన్యూ లాంటి ప్రాధాన్యత గల శాఖల్లో సైతం ఫోకల్ స్థానాల్లో పోస్టింగ్ లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.కాపు జేఏసీ నాయకులు జొన్న రాజేష్ మాట్లాడుతూ ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవిని త్యాగం చేసి రాత్రింబగలు.. కాపుల సమస్యలపై కృషి చేస్తూ ముందుకు వెళుతున్న మహనీయుడు చందు జనార్ధన్ అని అన్నారు. అయన లేకపోతే కందుకూరు ఘటన బయట ప్రపంచానికి తెలిసేది కాదని.. సంగతులు రెండో రోజే అక్కడికి వెళ్లి పరిస్థితి సమీక్షించి ప్రెస్ మీట్ పెట్టిన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మొట్టమొదటి వ్యక్తి కాపు జేసి రాష్ట్ర అధ్యక్షుడు చందు జనార్ధన్ మాత్రమే కొన్నిప్రెస్ మీట్ పెట్టిన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మొట్టమొదటి వ్యక్తి కాపు జేసి రాష్ట్ర అధ్యక్షుడు చందు జనార్ధన్ మాత్రమే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాపు పెద్దలు అల్లుడు సాంబశివరావు, మిరియాల శ్రీనివాస్, ఏసుదాసు, ఆకుల రామకృష్ణ, APMSIDC ఛైర్మెన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, గంజి చిరంజీవి,కోట వినూత, గాదె వెంకటేశ్వరరావు, అమ్మిశెట్టి వాసు, వంగవీటి ఆశా కిరణ్, బోండా ఉమా, కిలారి రోశయ్య,కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు, , తోట సాంబశివరావు, చందు భావన్నారాయణ,యర్రంశెట్టి రాము, వీరిశెట్టి వెంకటేశ్వరరావు, పులిగడ్డ సత్యనారాయణ, కుసుమ, వందన, అంబటి తిరుపతిరావు, సామల నాగేశ్వరావు, సుంకర రఘుపతి, ఆకుల జయసత్య.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, ముఖ్య నాయకులు, వివిధ కాపు సంఘ నేతలు పాల్గొన్నారు.

# హెూలీ స్టిక్ ఫిజియో క్యూర్ క్లినిక్ ప్రారంభం

**గుంటూరు నవంబర్ 23 (లక్ష్యం న్యూస్)**

స్తంభాలగరువులో ఆదివారం మెయిన్ రోడ్ లో హెూలీ స్టిక్ ఫిజియో క్యూర్ క్లినిక్ ను ఎమ్మెల్యే గళ్ళ మాధవి, ఎమ్మెల్యే నసీర్ ప్రారంభించారు. ఆదివారం ఉదయం క్లినిక్ ఆర్గనైజర్స్ డాక్టర్ షేక్ .భాష, డా. మస్తాన్వలి ,డాక్టర్ సుధీర్ నేలపాటి తో కలిసి క్లినిక్ ను లాంఛనంగా ప్రారంభించారు. వివిధ విభాగాలను ప్రారంభించారు. రోగులకు అవసరమైన వైద్య, సాంకేతిక ,అధునాతన సామాగ్రిని పరిశీలించారు. వైద్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి ,ఎమ్మెల్యే నసీర్ మీడియాతో మాట్లాడారు. ఆధునిక జీవనశైలితో అనేక వ్యాధులు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు .అలాగే వివిధ ప్రమాదాలతో అనారోగ్య సమస్యలు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సాధారణ వైద్య చికిత్సలతో పాటు, ఫిజియోథెరపీ ,ఆక్యుపంచర్ వైద్య విధానాలు రోగులకు మంచి ఫలితాలను ఇస్తున్నాయన్నారు. సాధారణ వ్యాధులతో నయం కానీ జబ్బులను, నొప్పులను ఫిజియోథెరపీ ఆక్యుపక్చర్ ద్వారా, ఎటువంటి దుష్ఫలితాలు లేకుండా నయం చేస్తున్నారని అన్నారు. ఎటువంటి సర్జరీలు లేకుండా కేవలం సాధారణ చికిత్సలతో రోగులకు వ్యాధులు నయం చేస్తున్నారని అన్నారు .ఫిజియోథెరపీ ఆక్యుపెన్చర్ సేవలను అందరూ రోగులు వినియోగించుకోవాలని కోరారు. ముఖ్యంగా ఎముకలు, కీళ్లు, నరాలు కు సంబంధించిన సమస్యలతో బాధపడేవారు ఈ చికిత్స విధానాల ద్వారా మెరుగైన ఆరోగ్య జీవనం పొందవచ్చని ఎమ్మెల్యే మాధవి,




ఎమ్మెల్యే నజీర్ క్లినిక్ వైద్యులు డాక్టర్ భాష, డాక్టర్ మస్తాన్వలి, డాక్టర్ సుధీర్ పేర్కొన్నారు తమ క్లినిక్ ద్వారాఅందిస్తున్ సేవలను రాజధాని వాసులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# బొండాడ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

❖ప్రతిభావంతులు ప్రోత్సాహం సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థితికి ఎదగాలి

❖అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

❖82మందికి రూ.6లక్షలు స్కాలర్ షిప్స్ పంపిణీ

**అవనిగడ్డ: నవంబర్ 23 లక్ష్యం న్యూస్**

బొండాడ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని, ప్రతిభావంతులైన విద్యార్థులు ఈ సంస్థ ప్రోత్సాహం సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థితికి ఎదగాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆదివారం అవనిగడ్డ గాంధీక్షేత్రంలో బొండాడ ఫౌండేషన్ నిర్వాహకులు ప్రముఖ పారిశ్రామికవేత్త బొండాడ రాఘవేంద్రరావు ఆర్థిక సహకారంతో రాయల్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వార్షిక స్కాలర్ షిప్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సంస్థల ఆధ్వర్యంలో ఇప్పటికి విద్యార్థులకు రూ.కోటి సహాయం చేయటం, మరో




రూ.30 లక్షలు సహాయం లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహించటం ముదావహం అన్నారు. విద్య, క్రమశిక్షణ, అంకితభావం, నిబద్ధతలతో జీవితంలో సామాన్య స్థితి నుంచి ఉన్నత స్థితికి చేరుకుని ప్రతిభ కలిగిన విద్యార్థులను గుర్తించి ఆర్థిక ప్రోత్సాహం అందిస్తున్న బొండాడ రాఘవేంద్రరావును స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. సేవామూర్తిగా సామాజిక సేవ చేసేందుకు ముందుకు వచ్చి బొండాడ ఫౌండేషన్ ద్వారా కార్యక్రమాలు చేపట్టిన రాఘవేంద్రరావు సతీమణి బొండాడ నీలిమ అభినందనీయులు అన్నారు. ఈ సందర్భంగా బొండాడ ఫౌండేషన్ చైర్ పర్సన్ బొండాడ నీలిమ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చేతులమీదుగా నియోజకవర్గంలోని 82 మంది కళాశాల విద్యార్థులకు రూ.ఆరు లక్షలు స్కాలర్ షిప్స్ అందచేశారు. రాయల్ సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ సీతాలం రాంబాబు, కార్యదర్శి తోట పద్మనాభరావు, కోశాధికారి అంకం రామసాయి ప్రసాద్, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఓసూరి బాల బాలాజీ, నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, బొండాడ రాఘవేంద్రరావు తనయుడు జితిన్ చంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు బొండాడ ఫౌండేషన్ సహకారంతో ఆర్ఎస్ఎస్ జిల్లా పర్యావరణ ప్రముఖ్ డాక్టర్ వంగర శేషగిరి రూ.25వేలు విలువ కలిగిన స్టీల్ ప్లేట్లు, గ్లాసులను ఆరోగ్య భారతి ప్రతినిధులు గుడిసేవ విష్ణుప్రసాద్,తుంగల వెంకటగిరిలకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, బొండాడ నీలిమ అందచేశారు.

# జిల్లా 50వ మహాసభలను జయప్రదం చేయండి

**గుంటూరు నవంబర్ 23 (లక్ష్యం న్యూస్)**

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) గుంటూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానికంగా బ్రాడీపేట ఉన్న ఎస్ఎఫ్ఐ గుంటూరు జిల్లా కార్యాలయంలో మహాసభల పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా లిఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. కిరణ్ మాట్లాడారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 50వ మహాసభలు గుంటూరు నగరంలో నవంబర్ 30 తేదీ జరుగుతుందన్నారు. దీనిలో విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నామన్నారు..ఈ మహాసభలకు జిల్లా నలుమూలల నుండి 200 మంది విద్యార్థులు పాల్గొంటారన్నారు. విద్యారంగ సమస్యలపై మరియు విద్యారంగా అభివృద్ధి కోసం పలు విషయాలు మాట్లాడుకోవడం జరుగుతుంగన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నెర కావస్తున్నా నేటికీ విద్యార్థుల



సమస్యలు పరిష్కారం కాలేదని ,బకాయిలు ఉన్న ఫీజు రీయింబర్స్, స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలని తెలిపారు. సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలని మెస్ ఛార్జీలు పెంచాలని, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన శాఖ మినహా అన్ని శాఖల పనులు చేస్తున్నారని విద్యారంగాన్ని పూర్తిగా గాలికి వదిలేసారని ,యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలు కోసం ఆలోచించడం లేదని అన్నారు. అదేవిధంగా యూనివర్సిటీలో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, జూనియర్ డిగ్రీ కళాశాల కళాశాలల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మెడికల్ కాలేజీల సీట్ల అమ్మకానికి వ్యతిరేకించి నేడు అధికారంలోకి వచ్చాక అవే మెడికల్ కాలేజీలను 100% ప్రైవేటు వ్యక్తులకు కారుచౌకగా అమ్మడాన్ని వ్యతిరేకించారు. ఈ మహాసభలను జయప్రదం చేయాల్సిందిగా విద్యార్థులను కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ సమీర్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు యశ్వంత్, ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్ష కార్యదర్శులు కిరణ్ దాసరి,సౌమ్య, నగర ఉపాధ్యక్షులు సుర్జిత్, నవీన్, నగర సహాయ కార్యదర్శి రాజ్, వెంకీ, కమిటీ సభ్యులు గోపి, జిష్ణు, లోకేష్, నశీర్, ఫర్హాన్ తదితర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతపై అవగాహన ర్యాలీ చేపట్టిన తపాలా సిబ్బంది

**మంగళగిరి నవంబర్ 23 ( లక్ష్యం న్యూస్)**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వచ్ఛభారత్ లో భాగస్వాములై మంగళగిరి ప్రధాన తపాలా కార్యాలయ సిబ్బందితో ర్యాలీ నిర్వహించామని మంగళగిరి సబ్ డివిజన్ అధికారి ఆర్ రాధాకృష్ణమూర్తి చెప్పారు. పరిసరాల పరిశుభ్రత పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించటమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం అని ఆయన అన్నారు. మంగళగిరి పట్టణంలోని తపాలా కార్యాలయ సిబ్బందితో డివిజన్ అధికారి రాధాకృష్ణమూర్తి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారు స్టేషన్ రోడ్ లో గల ప్రధాన తపాలా కార్యాలయం నుండి పాత బస్టాండ్ సెంటర్ వరకు స్వచ్ఛభారత్ పై స్థానికులకు అవగాహన కలిగిస్తూ ర్యాలీ




నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ. గాంధీజీ కలలు కన్నా స్వరాజ్యాన్ని నిర్మించేందుకు ప్రధాని నరేంద్ర మోడీ 2002లో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారని చెప్పారు, ఇప్పటికే పట్టణ ప్రాంతాలలో కొంత మార్పు నెలకొందని చెప్పారు, గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కలిగిస్తూ చైతన్య పరచవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమాలలో స్థానిక ప్రజలు భాగస్వాములై స్వచ్ఛ రహిత మంగళగిరిగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో హెడ్ పోస్ట్ మాస్టర్ కుర్ర శ్రీనివాసరావు, భీమిడి రామకృష్ణ, తపాలా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అక్రమ సంబంధం నేపథ్యంలో భార్య హత్య - నిందితుడు అరెస్ట్



**మంగళగిరి నవంబర్ 23 ( లక్ష్యం న్యూస్)**

అక్రమ సంబంధం వలన భార్యను హత్య చేసిన భర్తను గ్రామీణ పోలీసులు అరెస్ట్ చేశారు.శనివారం గ్రామీణ పోలీస్ సర్కిల్ కార్యాలయంలో మీడియా సమావేశంలో డిఎస్పి మురళీకృష్ణ వెల్లడించిన వివరాల ప్రకార పిఠాపురం వాసి కిలిమి శివశంకర్ రెడ్డి, విజయవాడ పెనమలూరు గ్రామానికి చెందిన శివపార్వతి ప్రేమ వివాహం చేసుకొని కుటుంబ జీవనం కొనసాగిస్తున్నారు.పిఠాపురంలో కొంతకాలం, అనంతరం విజయవాడలో కాపురం ఉంటూ స్వీట్ షాప్‌లో స్వీట్లు తయారు చేసే పనిలో నిమగ్నమయ్యాడు. వ్యాపారంలో నష్టం రావడంతో తాత్కాలికంగా ప్రాంతం మార్చుకున్న ఈ దంపతుల మధ్య విభేదాలు తీవ్రం కాగా, శివపార్వతికి వేరే వ్యక్తితో అక్రమ సంబంధం ఉన్నట్టు శంకర్ రెడ్డికి సమాచారం తెలుసుకున్నారు.ఈ నేపథ్యంలో ఎర్రబాలెం గ్రామానికి చేరుకున్న శంకర్ రెడ్డి, ఆమె గురించి విచారణ జరిపి అక్రమ సంబంధం నిజమని తెలుసుకున్నాడని పోలీసులు తెలిపారు. ఈ కోపంతో గత నాలుగు రోజుల క్రితం తెరపాలం ప్రాంతంలో శివపార్వతిని గొంతునులిమి హత్య చేసి పరారయ్యాడు..ఈ విషయం పై మృతురాలి అన్న ఫిర్యాదు ఆధారంగా రూరల్ ఎస్సై వెంకట్ దర్యాప్తు ప్రారంభించి, గ్రామీణ సీఐ పర్యవేక్షణలో నిందితుడు శంకర్ రెడ్డిని అరెస్ట్ చేసినట్లు డి.ఎస్.పి సిహెచ్ మురళీకృష్ణ వెల్లడించారు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక

ఆదివారం 24-11-2025

# లాంచీ స్టేషన్ ఆదాయం రూ.50 వేలు!

## నాగార్జునకొండను సందర్శించిన పలువురు పర్యాటకులు



**మాచర్ల, నవంబర్ 23 లక్ష్యం న్యూస్**

ప్రపంచ పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతున్న నాగార్జునకొండను ఆదివారం పలువురు పర్యాటకులు పెద్ద సంఖ్యలో సందర్శించారు. ఈ సందర్భంగా విజయపురిసౌత్ లాంచీ స్టేషన్ వద్ద సందడి నెలకొంది. ఈ విషయాన్ని స్థానిక లాంచీ స్టేషన్ యూనిట్ మేనేజర్ కే. మస్తాన్ బాబు వెల్లడించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పర్యాటకులు లాంచీ స్టేషన్ చేరుకుని, లాంచీల ద్వారా కొండపైకి వెళ్లి బుద్ధుడి అవశేషాలు, మ్యూజియాన్ని తిలకించారు. పర్యాటకుల రాకతో ఏపీ పర్యాటక శాఖకు ఒక్కరోజులో రూ.50 వేల ఆదాయం సమకూరినట్లు మేనేజర్ మస్తాన్ బాబు తెలిపారు.

**టికెట్ ధరలు, సౌకర్యాలు**

నాగార్జునకొండను సందర్శించే పర్యాటకులు, ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థుల సౌకర్యార్థం లాంచీ సర్వీసులు నిరంతరం అందుబాటులో ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. పర్యాటకులు, విద్యార్థులు ఈ లాంచీ సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రస్తుత టికెట్ ధరలు వివరాలను ఆయన తెలియజేస్తూ, పెద్దలకు రూ.200 కాగా, పిల్లలకు రూ.150గా నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లాంచీ యూనిట్ మేనేజర్‌తో పాటు దత్త కుమార్, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దాయన ధైర్యంగా ఉండండి ఎమ్మెల్యే జూలకంటి పరామర్శ.





**మాచర్ల ఇంచార్జ్ : నవంబర్ 23 ( లక్ష్యం న్యూస్ )**

దుర్గి మండలం, ఆత్మకూరు గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు బృంగా లింగయ్య అనారోగ్యంతో స్థానిక రవితేజ హాస్పటల్ చికిత్స పొందుతున్నారని తెలుసుకుని ఆయనను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పరామర్శించారు. ఆదివారం స్థానిక రింగ్ రోడ్డులో ఉన్న ఆసుపత్రికి స్వయంగా వెళ్లి.., అందుతున్న చికిత్సపై ఆరా తీశారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని లింగయ్యకు జూలకంటి సూచించారు. ఆయన వెంట కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# నేడు తాసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక




**మాచర్ల, నవంబరు 23 లక్ష్యం న్యూస్**

మాచర్ల తాసిల్దార్ కార్యాలయంలో నేడు సోమవారం 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ కిరణ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మాచర్ల పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలు వారి సమస్యలను 'పీజీఆర్ఎస్' కార్యక్రమంలో ఫిర్యాదు రూపంలో సమర్పించవచ్చని తాసిల్దార్ తెలిపారు. ఈ విధంగా అందిన సమస్యలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరవుతారని, తద్వారా ప్రజల సమస్యలకు తక్షణమే పరిష్కారం లభిస్తుందని తాసిల్దార్ కిరణ్ కుమార్ స్పష్టం చేశారు.

# వైభవంగా సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు

## ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 1500 మందికి అన్నదానం





**విజయపురిసౌత్ : నవంబర్ 23 (లక్ష్యం న్యూస్)**

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు విజయపురిసౌత్ లోని శ్రీ సత్యసాయి ప్రేమ మందిరంలో ఆలయ ధర్మ కర్తలు కె.శ్రీహరి ప్రసాద్,కె.వి.వి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం వైభవంగా నిర్వహించారు.ఆలయ అర్చకులు హనుమంత చార్యులు ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపారు.అనంతరం భక్తులు స్వామి వారిని పల్లకిలో గ్రామ పురవీధుల్లో వైభవంగా ఊరేగింపు జరిపారు.ఆలయ కమిటీ సభ్యులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బెడ్లు పంపిణీ చేశారు.మధ్యాహ్నం 1500 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.సాయంత్రం 100 దీపాలను వెలిగించి కేక్ ను కట్ చేసి భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏపీ హైకోర్టు అడ్మినిస్ట్రేటర్ వి.రామకృష్ణ ప్రసాద్,టీజీ జెన్ కో ఎస్ ఈ బి.రఘురాం,ముల్కా జానారెడ్డి,గొంతిన సాయిరాం,రాజేష్,జీవికె కృష్ణమూర్తి,రామకృష్ణ, పవన్,నాగరాజు,మీసాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ మండపాన్ని ప్రారంభించిన కేంద్రమంత్రి పెమ్మసాని



**కొల్లిపర నవంబర్ 23 (లక్ష్యం న్యూస్)**

మండలంలోని కుంచవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వారాహి అమ్మవారి దేవస్థాన ఆవరణలో నిర్మించిన కళ్యాణ మండపాన్ని కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ప్రారంభించారు. ముందుగా ఆలయ అధ్యక్షులు తన్నీరు శ్రీనివాస బాబు నాగమల్లేశ్వరి దంపతులు కేంద్ర మంత్రి చంద్రశేఖర్ కు స్వాగతం పలుకుగా ఆలయ అర్చకులు వేదమంత్రోచరణతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వారాహి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంల వడ్రాణం హరిబాబు, ముద్దాభక్తుని రమణయ్య, సాంబిరెడ్డి, తాళ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలానికి కొత్త బస్సు - నరసరావుపేటకు ఎక్స్‌ప్రెస్ సర్వీస్

## ఆదేశాలు జారీ చేసిన ఆర్టీసీ నెల్లూరు జోనల్ చైర్మన్ సన్నారెడ్డి సురేష్ రెడ్డి





**మాచర్ల, నవంబర్ 23 లక్ష్యం న్యూస్**

ఆర్టీసీ నెల్లూరు జోనల్ చైర్మన్ శ్రీ సన్నారెడ్డి సురేష్ రెడ్డి మాచర్ల పర్యటనలో స్థానిక ఆర్టీసీ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా, మాచర్ల–శ్రీశైలం మార్గంలో నడుస్తున్న పాత బస్సును మార్చి, వెంటనే కొత్త బస్సును ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే, జిల్లా కేంద్రమైన నరసరావుపేటకు ఎక్స్‌ప్రెస్ బస్సు సౌకర్యాన్ని తక్షణమే ప్రారంభించాలని ఆదేశించారు.

**పరిశుభ్రతపై ఆగ్రహం: కాంట్రాక్టర్‌కు తీవ్ర హెచ్చరిక**


ఆదివారం మాచర్లలో పర్యటించిన చైర్మన్ సురేష్ రెడ్డి ముందుగా ఆర్టీసీ గ్యారేజ్‌ను పరిశీలించి, బస్సుల రోడ్‌వర్తినెస్, మెయింటెనెన్స్‌పై సూచనలు చేశారు. అనంతరం బస్ స్టేషన్‌కు చేరుకుని ప్రయాణికులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బస్సు సర్వీసు కారణంగా పెరిగిన రద్దీ నేపథ్యంలో బస్సుల్లో సౌకర్యాలు మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. బస్టాండ్‌లో పరిశుభ్రత లోపాలను గమనించిన చైర్మన్, సంబంధిత కాంట్రాక్టర్‌ను పిలిపించి తీవ్రంగా హెచ్చరించారు. రోజుకు కనీసం నాలుగు సార్లు శుభ్రత నిర్వహించాల్సిందే అని స్పష్టం చేశారు. అంతేకాకుండా, పారిశుధ్య సిబ్బందికి PF సదుపాయం అందించకపోతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

**కార్గో సేవలు, కొత్త పెయింటింగ్ పనులు**

కార్గో సిబ్బందితో సమావేశమై కస్టమర్లకు మర్యాదపూర్వక సేవలు అందించాలని, కార్గో సేవలు వినియోగించుకునేందుకు వచ్చినవారికి కూర్చునే సౌకర్యం తప్పనిసరిగా కల్పించాలని ఆయన ఆదేశించారు. బస్ స్టేషన్‌కు పెయింటింగ్ పనుల కోసం ఈ నెలలో టెండర్లు పిలుస్తున్నట్లు ఈ సందర్భంగా చైర్మన్ తెలిపారు.

**త్వరలోనే 1500 కొత్త ఎలక్ట్రిక్ బస్సులు**

మహిళలకు ఫ్రీ సౌకర్యం నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా బస్సుల్లో భారీ రద్దీ పెరుగుతోందని చైర్మన్ పేర్కొన్నారు. త్వరలోనే రాష్ట్రానికి 1500 కొత్త ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయి అని ఈ సందర్భంగా వెల్లడించారు. అనంతరం, డ్రైవర్లు–కండక్టర్లతో సమావేశమై వారి సమస్యలను విన్న ఆయన, వాటి పరిష్కారానికి హామీ ఇచ్చారు. మాచర్లకు వచ్చిన చైర్మన్ సురేష్ రెడ్డిని స్థానిక బిజెపి నాయకులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఓర్సు క్రాంతి కుమార్, సీనియర్ నేతలు కూనిశెట్టి వెంకటేశ్వరులు, బొగ్గవరపు మస్తాన్రావు, పోకూరి కాశీపతి, ప్రధాన కార్యదర్శి ఏచూరి సురేష్, ఉపాధ్యక్షులు మారం వంశీ, శివకోటయ్య, రెంటచింతల మండల అధ్యక్షుడు బోయ నాగిరెడ్డి, వెల్దుర్తి మండల అధ్యక్షుడు పీట్ల లక్ష్మణ్, నీరజ్, గణేష్, ఆర్టీసీ అధికారులు, కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పేరుతో అడవుల నుండి ఆదివాసీలను...

- ❖భూముల నుండి రైతులను
- ❖గెంటివేస్తున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడండి
- ❖రైతు కూలీ సంఘం పిలుపు

**విజయవాడ: నవంబర్ 23 లక్ష్యం న్యూస్**

అభివృద్ధి పేరుతో అడవుల నుండి ఆదివాసీలను, భూముల నుండి రైతు, కూలీలను గెంటివేతను వ్యతిరేకించండని రైతు కూలీ సంఘం(ఏపి) రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. గిరిజన ప్రాంతాల్లో ప్రజలపై కొనసాగుతున్న ప్రభుత్వం నిర్బంధకాండని ఖండించింది. ఈ మేరకు ఆదివారం నగరంలోని గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు సింహాద్రి ఝాన్సీ మాట్లాడుతూ ఈనెల 26న జరిగే దేశవ్యాప్త నిరసన ప్రదర్శనలను, జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాల అందజేయాలని విజ్ఞప్తి చేశారు. అన్ని పంటలకు మద్దతు ధర చట్టబద్ధత చేయాలని, రుణమాఫీ చేయాలని, వ్యవసాయ కూలీల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యుత్ బిల్లు 20 20 ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, జారీ చేసిన నోటిఫికేషన్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగాన్ని సామ్రాజ్యవాదుల పాదాక్రాంతం చేసే విత్తన చట్టం ముసాయిదాను వెనక్కి తీసుకోవాలని కోరారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఛతీష్ గడ్ అటవీ ప్రాంతంలో ఆపరేషన్ కగార్ పేరుతో అమాయక ఆదివాసి ప్రజలపై అక్రమ అరెస్టులు, అణిచివేత, నిర్బంధం, బూటకు ఎన్కౌంటర్లను తక్షణమే నిలుపుదల చేయాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పట్టుకోడానికి అవకాశం ఉన్న పట్టుకుని ఏకపక్షంగా కాల్పులు జరిపి హత్యలు చేయడాన్ని ఖండించారు. అమాయక ఆదివాసీలపై అక్రమ కేసులని తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరారు. ఆదివాసి గ్రామాలను 5వ ,6వ షెడ్యూల్ గ్రామాలుగా ప్రకటించాలని, 1/70 చట్టం వర్తింపు చేయకుండా, వివిధ ప్రాజెక్టుల పేరుతో ఆదివాసి భూములను ప్రభుత్వం ఎందుకు గుంజుకుంటుందని, వారిని భూనిర్వాసితులను చేస్తుందని మండిపడ్డారు. మన్యం జిల్లా దుగ్గేరు ప్రాంతంలో 2000 మెగావాట్ల సామర్థ్యంతో హైడ్రోపవర్ పంపుడ్ స్టోరేజ్ ప్రాజెక్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని, వేలాది ఎకరాల సేకరణకు సిద్ధమవుతుందని వివరించారు. ప్రాజెక్టుకు అవసరమైన జల వనరులను ఆడారిగెడ్డ నుండే గాక, తోటపల్లి, వెంగళరాయసాగర్ రిజర్వాయర్లు నుండి కూడా నీళ్లు తీసుకుంటున్నారని తెలిపారు. రైతాంగాన్ని ఎండగట్టి, బడా కార్పొరేట్ కంపెనీలకు భూములు పరిహారం ఇవ్వటాన్ని తప్పుపట్టారు. రాష్ట్రంలో శ్రీకాకుళం, అనంతపురం, అల్లూరి జిల్లాల్లో హైడ్రో పవర్ పంపుడు స్టోరేజ్ ప్రాజెక్టుల నిర్మాణానికి, పంటల పండే రైతులు భూములు ప్రభుత్వం కాజేసి ప్రాజెక్టులకు కట్టబెట్టడాన్ని సరైన విధానం కాదని ప్రభుత్వాన్ని తప్పుపట్టారు. విద్యుత్ ఉత్పత్తి రైతాంగ ప్రయోజనాల కోసం కాకుండా, విశాఖలోని బడా కార్పొరేట్ కంపెనీలకు, గూగుల్ డేటా సెంటర్ భారీ విద్యుత్ అవసరాల కోసం, భారీ కార్పొరేట్ల లాభాల కోసం ప్రజాజీవనాడులని ఛిద్రం చేస్తూ, వేలాది ఎకరాల భూములు సేకరణకు పూనుకోవటాన్ని తక్షణమే నిలుపుదల చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు కూలి సంఘం(ఏపి) భూ నిర్వాసిత రైతులుకి అండగా నిలబడి ఆదివాసి, గిరిజనుల పక్షాన ఉద్యమాల నిర్మాణం చేస్తుందని, ఇందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు యు వీరబాబు, కె మోహన్, రాష్ట్ర సహాయ కార్యదర్శి యు.నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వివి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.




# పల్నాటి ఉత్సవాలలో కీలక ఘట్టం లంకన్న ఓరుగు

## లంకన్నకు ప్రాణప్రతిష్ట చేసిన పిఠాధిపతి పిడుగు. తరుణ్ చెన్నకేశవ







**కారంపూడి ,నవంబర్ 23 , (లక్ష్యం న్యూస్)**

పల్నాటి ఉత్సవాలలో చివరిరోజు కల్లిపాడు కార్యక్రమంలో లంకన్న ఓరుగు కార్యక్రమం జరుగుతుంది. వీరుల దేవాలయం ప్రాంగణంలో లంకన్న కార్యక్రమం ఎంతో రసవత్తరంగా జరుగుతుంది. కల్లిపాడు రోజు ఉదయాన్నే పూజారులు, ఆచారులు లంకన్నను ప్రాణం లేని వ్యక్తిగా ఒకరిని తయారు చేసి ఆలయం ప్రాంగణంలోని లంకన్న ఓరుగు స్థలంలో ఒక చోట పడుకోపెట్టి విద్యావంతులు, ఆచరవంతులు లంకన్న ఓరుగు కథ చెప్పేదరు. ముందుగా గ్రామోత్సవం నిర్వహించి అంకాళమ్మ తల్లి , చెన్నకేశవస్వామి దేవాలయంలో కొణతలు పూజలు నిర్వహించి పిఠాధిపతి పిడుగు. తరుణ్ చెన్నకేశవ ఇంటి వద్దకు వెళ్లి పిఠాధిపతిని వెంట తీసుకొని లంకన్న ఓరుగు వద్దకు వెళ్లి పిఠాధిపతి వచ్చి లంకన్నకు తీర్థం ఇచ్చి ప్రాణప్రతిష్ట చేస్తారు. ఈ సమయంలో " గోవిందా గోవిందా " జై చెన్నకేశవ నినాదాలతో వీరుల దేవాలయం ప్రాంతం మారుమోగిపోతుంది. మరోవైపు ఆచరవంతులు కట్టిసాము చేపట్టి శంకుతీర్ధ మండపంలో ఉన్న పిఠాధిపతి వద్దకు వచ్చి తీర్థం తీసుకొని వెళ్తారు. దీనితో లంకన్న ఓరుగు కార్యక్రమం ముగుస్తుంది. ఈ లంకన్న ఓరుగు కార్యక్రమంలో ఇప్పటికి లంకన్న వంశీకులు పాల్గొంటారు.

# రాష్టంలో యాదవ సామాజిక వర్గమంతా ఐక్యంగా ముందుకు సాగాలి

**గుంటూరు నవంబర్ 23 (లక్ష్యం న్యూస్)**

రాష్ట్రంలో యాదవ సామాజిక వర్గీయులంతా ఐక్యంగా చైతన్యంతో రాజ్యాధికార సాధనా దిశగా పయనించాలని జాతీయ యాదవ సంఘం ప్రతినిధులు బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ డాక్టర్ ఆల వెంకటేశ్వర్లు పేరయ్య తాళ్ల నాగరాజు బాలయ్య క్రాంతి కుమార్ పిలుపునిచ్చారు ఆదివారం నగరంలోని ఎన్ఆర్ రింగ్ రోడ్ లో ని శ్రీకృష్ణ నిరం ప్రాంగణంలో యాదవ కార్తీక వన సమారాధన కార్యక్రమం జరిగింది గుంటూరు తో పాటు జిల్లా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాంతాల నుండి యాదవ వర్గీయులు సకుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు అలాగే యాదవ ప్రజాప్రతినిధులు అధికారులు సంఘాల నాయకులు ప్రముఖులు పాల్గొన్నారు గుర్తు చేసే విధంగా కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు వివిధ సంగీత సాంస్కృతిక కార్యక్రమాలను ఆటపాటలను నిర్వహించారు వివిధ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచిన యాదవ విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు అనంతరం జరిగిన సమావేశంలో బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ పేరయ్య వెంకటరావు క్రాంతి కుమార్ నాగరాజు బాలయ్య తదితరులతోపాటు ప్రజాప్రతినిధులు మాట్లాడారు యాదవ వర్గీలంతా విద్య ఉద్యోగ రంగాలలో రాణించాలన్నారు ఆధునిక విద్యను అందిపుచ్చుకొని సమాజంలో అగ్రస్థానంలో నిరవాలన్నారు అలాగే రాజకీయ పాలన రంగాల్లో ముందుకు పురోగమించాలన్నారు ప్రభుత్వం కూడా యాదవ వర్గానికి చట్టసభల్లో సముచిత ప్రాధాన్యత కల్పించాలనిఒక్కరు కోరారు.



# గత పాలకులు అభివృద్ధిని విస్మరించి.. అవినీతిని ఆదరించారు : ప్రత్తిపాటి





- మంత్రిగా, ఎమ్మెల్యేగా ఉండికూడాగడచిన ఐదేళ్లలో చిన్న గుంత కూడాపూడ్చించలేదు.
- రోడ్ల నిర్మాణంలో చంద్రబాబుకు జాతీయస్థాయిలో మంచిపేరు : ప్రత్తిపాటి.
- రూ.60 లక్షలతో నిర్మించిన సీసీరోడ్లు, డ్రైన్లు..రూ.44లక్షలతో నిర్మించిన సచివాలయ భవనం ప్రారంభించిన ప్రత్తిపాటి
- రూ. 2.23 కోట్ల సీ.ఆర్.డీ.ఏ నిధులతో చేపట్టిన లింగారావుపాలెం-యడ్లపాడు బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి.

**యడ్లపాడు నవంబర్ 23 లక్ష్యం న్యూస్**

నాణ్యతతో కూడిన రోడ్ల నిర్మాణంలో చంద్రబాబు నాయకత్వానికి జాతీయస్థాయిలో మంచి పేరుందని, ప్రజలకు అత్యవసరమైన రోడ్లు, ఇతర మౌలిక వసతుల కల్పన పనుల్లో కూటమిప్రభుత్వం రాజీ పడబోదని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. యడ్లపాడు మండల కేంద్రంలో రూ.60 లక్షలతో నిర్మించిన నూతన సీసీరోడ్లు, డ్రైన్లు, రూ.44 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనం ప్రారంభించిన ప్రత్తిపాటి.. రూ.2.23 కోట్లతో చేపట్టిన లింగారావుపాలెం-యడ్లపాడు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి, మైదవోలు గ్రామ మంచినీటి చెరువులో రూ.15 లక్షలతో ఏర్పాటు చేసిన గ్రావిటీ పైప్ లైన్ ప్రారంభించారు.

**-పనిచేయని వారిని పట్టుకొని వేలాడేవారు ..**

**కూటమిప్రభుత్వ అభివృద్ధిపై ఆలోచించుకోవాలి.**

గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలుచేసి, మొత్తం ఖజానా లూఠీ చేసినా కూడా కూటమిప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు రోడ్ల నిర్మాణం, మరమ్మతులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, యుద్ధప్రాతిపదికన పనులు పూర్తిచేయించారని ప్రత్తిపాటి చెప్పారు. గతప్రభుత్వంలో నియోజకవర్గం నుంచి మంత్రిగా పనిచేసిన వారు యడ్లపాడు మండలంలో ఏనాడూ ఒక్క రోడ్డుపై చిన్న గుంతను కూడా పూడ్చలేదని, అంతకుముందు టీడీపీ ప్రభుత్వంలో టెండర్లు పిలిచిన ఫిరంగిపురం-లింగారావు పాలెం రోడ్డు పనుల్ని కూడా పూర్తిచేయలేదన్నారు. ఐదేళ్లలో పనులు చేయని వైసీపీని, ఆ పార్టీ నాయకుల్ని పట్టుకొని వేలాడేవారు పనిచేసేవారిపై నమ్మకం ఉంచాలని, కూటమిప్రభుత్వం చేస్తున్న మంచిపై ఆలోచించాలని ప్రత్తిపాటి సూచించారు. 17 నెలల పాలనలో అధికారుల సాయంతో అన్ని మండలాల్లో రోడ్లనిర్మాణం ప్రారంభించి, చాలావరకు పూర్తిచేయడం జరిగిందన్నారు. యడ్లపాడు మండల కేంద్రానికి అన్ని గ్రామాలను అనుసంధానిస్తూ రోడ్ల నిర్మాణం చేపట్టామన్న ప్రత్తిపాటి.. బోయపాలెం - చెంగిజ్ ఖాన్ పేట మధ్య ఇప్పటికే రోడ్డు పూర్తైందని, యడ్లపాడు-ఉన్నవ మధ్య రోడ్డు నిర్మాణం జరుగుతోందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో ఎక్కడా కనీసం గ్రామాల రోడ్లపై కూడా తట్ట మట్టి వేయలేదని ప్రత్తిపాటి చెప్పారు. యడ్లపాడు గ్రామస్తులంతా ఐక్యంగా ఒకతాటిపై నిలిచి అభివృద్ధికి సహకరించడాన్ని ప్రత్తిపాటి ప్రశంసించారు. యడ్లపాడులోని తహసీల్దార్ కార్యాలయం నుంచి నేషనల్ హైవేవరకు ఉన్న రోడ్డు విస్తరణ పూర్తయిందని, దానిపక్కనే డ్రైన్ల నిర్మాణ పనుల్ని నేడు ప్రారంభించామన్న ప్రత్తిపాటి.. ప్రజల సౌకర్యానికి ఇబ్బంది కలిగిస్తూ, కొందరు రోడ్లను ఆక్రమించడం సరికాదని సూచించారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, మద్దూరి వీర రెడ్డి, జిల్లా కార్యదర్శి పోపూరి వెంకయ్య, కుర్రా రత్తయ్య, కందిమళ్ల రఘురామారావు, మద్దినేని సుబ్బారావు, జరుగుల అంజేశ్వరరావు,ముద్దన నాగేశ్వరరావు, పోపూరి రామారావు,పోపూరి వేంకట రత్తయ్య, పోపూరి రాఘవయ్య,పారా హరిబాబు,గోనుగుంట్ల హరిబాబు, గోనుగుంట్ల శ్రీనివాసరావు (ఎర్ర), పోపూరి నాగేశ్వరావు, ముత్తవరపు శ్రీనివాసరావు,గోనుగుంట్ల రవి కిరణ్, నక్కా పోతురాజు, నక్కా కోటేశ్వరరావు, మురుకుట్ల శ్రీధర్ కుమార్ (బుజ్జి) తోకల రాజేష్, సాధినేని సుధీర్,కనపర్తి లక్ష్మీ ప్రసాద్, కక్కెర నాగేశ్వరరావు , కట్టా శ్రీహరి రావు, ఎమ్మార్వో విజయ శ్రీ, ఎంపీడీవో హేమలత, పంచాయితీ కార్యదర్శి ఏ శశికళ,సిఆర్డిఏ ఏఈ , అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గురు తెలియని మృతదేహం లభ్యం

## నాగార్జునసాగర్ పరిధిలోని కృష్ణానది ఒడ్డున ఘటన



**మాచర్ల, నవంబర్ 23 లక్ష్యం న్యూస్**

కృష్ణానది ఒడ్డున గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది విజయపురి సౌత్ ఎస్ఐ అశోక్ తెలిపారు.కృష్ణానదిపై గల కొత్త వంతెన (న్యూ బ్రిడ్జ్) దిగువన ఆంధ్ర వైపు ఒడ్డున సుమారు 100 మీటర్ల దూరంలో ఈ శవాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడు సుమారు 45 నుంచి 50 సంవత్సరాల వయసు కలిగిన పురుషుడిగా భావిస్తున్నారు. అయితే, మృతదేహం పూర్తిగా కుళ్లిపోయి, గుర్తుపట్టలేని స్థితిలో ఉందని పోలీసులు తెలిపారు.తెల్లని నిండు చేతుల చొక్కా (ఫుల్ హ్యాండ్స్ షర్ట్), తెల్లని బనియన్, ఖాకీ రంగు ఫ్యాంటు ధరించి ఉన్నారు.నల్లని బెల్టు ధరించబడి ఉంది. మృతుని కుడిచేతి ఉంగరం వేలికి వెంకటేశ్వరస్వామి వెండి ఉంగరం ఉంది. ఈ మృతదేహానికి సంబంధించిన ఆచూకీ తెలిసినవారు కింద తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని విజయపురి సౌత్ ఎస్సై అశోక్ పోలీసులు కోరారు:నాగార్జునసాగర్ ఎస్ఐ: 9440900884నాగార్జునసాగర్ పోలీస్ స్టేషన్: 08642 278219మాచర్ల రూరల్ సీఐ: 9440796229.

# జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లా స్థాయి చెకుముకి సంబరాలు



**చిలకలూరిపేట నవంబర్ 23 లక్ష్యం న్యూస్**

పట్టణంలోని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర వ్యాపితంగా నిర్వహిస్తున్న చెకుముకి సంబరాలలో భాగంగా ఆదివారం పట్టణంలోని సాధినేని చౌదరయ్య రెసిడెన్షియల్ పాఠశాలలో పల్నాడు జిల్లా స్థాయి చెకుముకి సంబరాలు ఘనంగా జరిగాయి. జిల్లా అధ్యక్షులు కె వి.రమణ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కె.యస్.లక్ష్మణ్ రావు ముఖ్య.అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత వెలికితీసేందుకు, మరియు సైన్స్ పట్ల ఆసక్తి కలిగించేందుకు ఈ సంబరాలు దోహద పడతాయన్నారు. జిల్లాల్లోని వివిధ మండలాలకు చెందిన 25 ప్రవేటు గవర్నమెంట్ పాఠశాలల టీములు పాల్గొన్నాయి. టీంకు ముగ్గురు విద్యార్థుల వంతున 75 మంది విద్యార్థులు 50 మంది ఉపాధ్యాయులు ఈ సంబరాల్లో పాల్గొన్నారు. ప్రవేటు పాఠశాలల విభాగంలో ప్రథమ స్థానం వినుకొండ గీతం పాఠశాల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల విభాగంలో ప్రథమ స్థానం మాచర్ల జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థినులు కైవసం చేసుకుని కాకినాడలో ఈ డిసెంబర్ 21,22,23 తేదీలలో జరిగే రాష్ట్ర సంబరాలకు ఎంపికయ్యారు. కాగా ప్రవేటు పాఠశాలల విభాగంలో చిలకలూరిపేట కు చెందిన చైతన్య లిటిల్స్ విద్యార్థులు గెలుపొందారు . ఈ కార్యక్రమంలో విజేతలకు స్థానిక జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారు జ్ఞాపికలు మెడల్స్ అందజేశారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దార్ల బుజ్జిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి యస్.చలపతిరావుతో పాటు మాజీ ఏజిపి, దాసరి చిట్టిబాబు, పాఠశాల ప్రిన్సిపాల్ మహబూబ్ భాష, పలువురు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు స్థానిక జనవిజ్ఞాన వేదిక నాయకులు పాల్గొన్నారు.

# గార్డెన్స్ లో అరోమా కాఫీ అండ్ క్రీం మాల్ ప్రారంభం

**గుంటూరు నవంబర్ 23 (లక్ష్యం న్యూస్)**






రాష్ట్రంలోనోరూరించే రుచికరమైన హైటెక్ బిర్యానీలు. పిజ్జాలు, బర్గర్లు ,ఐస్ క్రీమ్స్ , కూల్ కాఫీలతో ఆహ్లాదకరమైన వంటకాలను కస్టమర్లకు అందించే, అరోమా గ్రూప్ ఆఫ్ కంపెనీ ఆదివారం తాజాగా, గార్డెన్స్ రాజేంద్రనగర్ మెయిన్ రోడ్ లో కాఫీ అండ్ కూల్ క్రీమ్స్ మాల్ను లాంచనంగా ప్రారంభించింది .ఆరోమా గ్రూప్ ఆఫ్ రెస్టారెంట్స్ అధినేత గంట శివనాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ ఐస్ క్రీమ్స్ కాఫీ మాల్ ఆరంభమైంది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో గంట శివనాగేశ్వరరావు, ఎండి రామిశెట్టి.గీత మాట్లాడారు .అరోమా గ్రూప్ ఆఫ్ కంపెనీ ఈపాటికీ రెస్టారెంట్ల రంగంలో ప్రవేశించి, కస్టమర్ల ఆదరాభిమానాలను పొందిందన్నారు. తాజాగా రెస్టారెంట్ కు చేరువలో కాఫీ అండ్ ఐస్ క్రీమ్స్ మాల్ను ప్రారంభించమన్నారు. అలాగే లక్ష్మీపురం రిలయన్స్ ఎదురు మరో రెస్టారెంట్ అండ్ కాఫీ క్రీమ్స్ మాల్ను ప్రారంభిస్తున్న మన్నారు. దాంతోపాటు రాష్ట్రంలోని విజయవాడ ,నెల్లూరు, తిరుపతి, ఒంగోలు, విజయనగరం,శ్రీకాకుళం, చిత్తూరు, అనంతపురం, కర్నూలు, కడప, విశాఖ తదితర అన్ని కార్పొరేషన్ ప్రాంతాలలో అరోమా గ్రూప్ ఆఫ్ రెస్టారెంట్స్ ను కాఫీ అండ్ క్రీమ్స్ మాల్ను ఏర్పాటు చేస్తున్నట్లు శివనాగేశ్వరరావు, గీత వెల్లడించారు. తమ రెస్టారెంట్ అండ్ కాఫీ అండ్ క్రీమ్స్ కేంద్రాలలో ప్రత్యేకంగా, సహజమైన వాతావరణంలో, కుటుంబాలకు ఎటువంటి నిర్దేశిత సమయం ,చార్జీలు లేకుండా కస్టమర్లకు అనుగుణంగా సేవలు అందిస్తున్నామన్నారు. కేవలం ఐటమ్స్ కు మాత్రమేధరలు తీసుకుంటామని చెప్పారు. ప్రధానంగా తమ వంటకాలను అప్పటికప్పుడే, నిమిషాల వ్యవధిలో కస్టమర్లకు,వంట చేసి వడ్డించడం జరుగుతుందన్నారు. ప్రధానంగా కుక్కర్ల పై మాత్రమే బిర్యానీలను వండించి అందించడం తమ ప్రత్యేకత అన్నారు. చైనీస్ ,సౌత్ ఇండియన్, నార్త్ ఇండియన్ ,హైదరాబాది బిర్యాని లను సుమారు 20 రకాల్లో అందిస్తున్నామన్నారు. అలాగే పిజ్జాస్ బర్గర్ ,కూల్ డ్రింక్స్ ,కూల్ కాఫీస్ అందించడం తమ ప్రత్యేకత అన్నారు. యావత్ కస్టమర్లు తమ అరోమా రెస్టారెంట్లను ఆదరిస్తున్నరని, అదే స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా అన్ని కార్పోరేషన్ ప్రాంతాలలో అరోమా రెస్టారెంట్లు, కాఫీ అండ్ క్రీమ్స్ మాల్స్ ను ప్రారంభిస్తున్నట్లు, అరోమా గ్రూప్స్ ఆఫ్ రెస్టారెంట్స్ కంపెనీ అధినేత గంట శివనాగేశ్వరరావు ,ఎండి గీత వెల్లడించారు.పిల్లలకు, మహిళలకు, యువతకు, యావత్ కుటుంబానికి అవసరమైన అన్ని రకాల వంటకాలను, ముఖ్యంగా వెజ్, నాన్వెజ్ వంటకాలను అందుబాటులో ఉంచామన్నారు. కస్టమర్ల అభిరుచి ఆదరాభిమానాల మేరకు తమ ఐటమ్స్ ను అందిస్తున్నామనినాగేశ్వరరావు. గీత చెప్పారు. రాజధాని అమరావతి వాసులతో పాటు యావత్ రాష్ట్ర ప్రజలంతా తమ రెస్టారెంట్ వంటకాలను ఆస్వాదించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# 69వ రాష్ట్ర స్థాయి అండర్-17 ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు స్టేడియం సిద్ధం

## స్టేడియం ను పరిశీలన చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు



**నరసరావుపేట నవంబర్ 23 (లక్ష్యం న్యూస్)**

నరసరావుపేటలోని సత్తెనపల్లి రోడ్డులోని డాక్టర్ కోడెల శివప్రసాద్ రావు క్రీడా ప్రాంగణంలో ఈ నెల 30వ తేదీ నుంచి ప్రారంభం కానున్న 69వ రాష్ట్ర స్థాయి అండర్-17 బాలురు %ఒ% బాలికల ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ ఏర్పాట్లను ఆదివారం నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పరిశీలించారు. గ్రౌండ్ స్థితిగతులు, మార్కింగ్, గ్రాస్ క్వాలిటీ, డ్రెస్సింగ్ రూమ్స్, దర్శకుల గ్యాలరీ తదితర సౌకర్యాలను ఆయన స్వయంగా తనిఖీ చేశారు. అధికారులతో చర్చించి, ఆటలు సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. “రాష్ట్రవ్యాప్తంగా వచ్చే యువ ఆటగాళ్లకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా స్టేడియంను అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా సిద్ధం చేస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.పరిశీలన అనంతరం అధికారులు, స్థానిక యువకులతో కలిసి సరదాగా ముచ్చటిస్తూ, కాసేపు క్రికెట్ ఆడి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో క్రీడా అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాసేవలోతమఆరోగ్యాన్నిపణంగాపెడుతున్ననిస్వార్థపరులుఆర్టీసిసిబ్బంది : ప్రత్తిపాటి








- రోగులను దేవుళ్లలా చూసుకుంటున్న సంస్థ శంకర కంటి ఆసుపత్రి.
- ప్రత్తిపాటి ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి సంయుక్తంగా ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభించిన మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట నవంబర్ 23లక్ష్యం న్యూస్**

కంటి వైద్య శస్త్రచికిత్సల నిర్వహణ, పేదలకు ఉచితంగా వైద్యసేవలు అందించడంలో శంకర కంటి ఆసుపత్రి విశేషకృషి చేస్తోందని, ప్రయాణికుల్ని సకాలంలో గమ్యస్థానాలకు చేర్చడంలో ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా పనిచేస్తున్న ఆర్టీసీ సిబ్బంది సేవలు వెలకట్టలేనివని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.ఆదివారం పట్టణంలోని ఏపీ.ఎస్. ఆర్.టీ.సీ బస్టాండ్ ప్రాంగణంలో ప్రత్తిపాటి ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి ఆర్టీసీ సిబ్బంది, ప్రజలకోసం సంయుక్తంగా ఏర్పాటుచేసిన ఉచిత కంటివైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ప్రత్తిపాటి మాట్లాడారు

**కంటిచూపు లేకుంటే ఎన్ని ఉన్నా ఉపయోగం లేనట్టే..**

ఆర్టీసీ సిబ్బందికి ఉచిత వైద్యసేవలు అందించేందుకు ప్రముఖ ఆసుపత్రులు చొరవ చూపాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రత్తిపాటి ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి నిర్వహిస్తున్న 37వ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్న ప్రత్తిపాటి.. రోగులను దేవుళ్లలా చూసే ఏకైక వైద్య సంస్థ శంకర కంటి ఆసుపత్రి మాత్రమేనన్నారు. పేదల్ని ప్రేమించాలన్న సత్యసాయి భోధనల్ని ఆచరణలో అమలు చేస్తున్న శంకర కంటి ఆసుపత్రి నిర్వాహకులు, వైద్యసిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రత్తిపాటి చెప్పారు. కంటిచూపు లేకుంటే ఎన్ని ఉన్నా ఉపయోగం లేదన్న ప్రత్తిపాటి.. కళ్లను కాపాడుకోవడంలో నిర్లక్ష్యం తగదన్నారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ నిర్వహించే ఉచిత వైద్య శిబిరాల విజయవంతంలో కంచర్ల శ్రీనివాసరావు పాత్ర ఎంతో ఉందన్నారు.

**బస్టాండ్ అభివృద్ధి పనులు అంచనాలు వెంటనే రూపొందించండి..**

ఆర్టీసీ సిబ్బంది సమస్యల పరిష్కారం, బస్టాండ్ ఆధునికీకరణ అభివృద్ధి విషయంలో తానెప్పుడూ ముందే ఉంటానన్న ప్రత్తిపాటి.. అభివృద్ధి పనుల అంచనాల్ని త్వరగా సిద్ధం చేయాలని స్థానిక ఆర్ ఎం కు సూచించారు. డీఎంతో చర్చించి వీలైనంత త్వరగా బస్టాండ్ అభివృద్ధి పనుల్ని ప్రారంభిద్దామని కార్మిక పరిషత్ నాయకులకు ప్రత్తిపాటి హామీ ఇచ్చారు.

**గత పాలకులు స్వామి భక్తికి పెంచిపోషించి... ప్రజాసమస్యలు విస్మరించారు**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పాలకులు తమ విలాసాలు, రాజభోగాల కోసం సత్కారాలు, పొగడ్తలనే విషసంస్కృతితో కూడిన స్వామి భక్తిని పెంచి పోషించారన్నారు. పేదల సంతోషంలో తన ఆనందాన్ని వెతుక్కునే నిస్వార్థ నాయకుడైన చంద్రబాబు పాలనలో ఇలాంటి వ్యక్తిగత ప్రయోజనాలకు స్థానం లేదని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. కూటమిప్రభుత్వంలో అలాంటి వాటికి స్థానం లేదన్న ఆయన.. పేదలకు సేవ చేసేవారు.. వారి కడుపు నింపేవారంటే తమకు ఎప్పుడూ అభిమానమేనని, సూచించారు. పేదల మనసుల్లో స్థానం పొందడాన్ని మించిన సత్కారం.. సన్మానం. సంతృప్తిని మించింది ఏదీ ఉండదనే వాస్తవాన్ని అభిమానులు, పార్టీశ్రేణులు గుర్తించాలన్నారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగపూర్ణ చంద్రరావు,పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, టీడీపీ నాయకులు కంచర్ల శ్రీనివాసరావు , కెల్లంపల్లి ఆచయ్య, పావులూరి వెంకటేశ్వర్లు , ఆర్టీసీ ఆర్ఎం అజిత్ కుమారి, డీఎం రాంబాబు, డాక్టర్ శ్రీనివాసరావు, ఆర్టీసీ ప్రెసిడెంట్ మువ్వ సుబ్బారావు, సెక్రెటరీ ప్రసాద్, ఆర్టీసీ అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిలకలూరిపేట బస్టాండ్ పరిశీలనకు వచ్చిన ఆర్టీసీ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి

## సురేష్ రెడ్డి ని ఘనంగా సన్మానించి న బీజేపీ నాయకులు.



**చిలకలూరిపేటనవంబర్ 23లక్ష్యం న్యూస్**

బస్టాండ్ పరిశీలనకు విచ్చేసిన బిజెపి నాయకులు ఆర్టీసీ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి ని భారతీయ జనతా పార్టీ నాయకులుమర్యాదపూర్వకగా కలిసి వారిని ఘనంగా సత్కరించరు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు నెల్లూరి ఈశ్వర్ రంజిత్, పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల శివ నాగేశ్వరరావు, చిలకలూరిపేట మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ మహబూబ్ సుభాని, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాలకు పునర్వైభవం కల్పిస్తాం




**గుంటూరు నవంబర్ 23 (లక్ష్యం న్యూస్ )**

దేవాలయాల అభివృద్ధి లక్ష్యంగా పయనిస్తామనీ,కూటమి పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర,శ్రీశైలం బోర్డు మెంబర్ బోడెపుడి వెంకట సుబ్బారావు స్పష్టం చేశారు.టీడీపీ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం దక్కిందన్నారు.గుంటూరు ఏటుకూరు రోడ్ డివిస్ నగర్ రామాలయం కళ్యాణ మండపంలో ఆదివారం సాయంత్రం ఆర్కే చౌదరి ఆధ్వర్యంలో శ్రీశైలం దేవస్థానం బోర్డు మెంబర్ బోడేపూడి వెంకట సుబ్బారావు,టీడీపీ సీనియర్గుంటూరు నవంబర్ 23 లక్ష్యం న్యూస్.గుంటూరు నవంబర్ 23 లక్షల న్యూస్గుంటూరు నవంబర్ 23 లక్ష్యంగుంటూరు నాయకులు కొంపల్లి మాలకొండయ్యకు ఘన సన్మాన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి కట్టుబడి ఉందని వివరించారు.ఈ కార్యక్రమంలో టీటీడీ నేతలు కొంపల్లి అర్జున్,మధు,ఎం రత్తయ్య,జీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలు

### సతీ సమేతంగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు



**నరసరావుపేట నవంబర్ 23 (లక్ష్యం న్యూస్)::**
ప్రేమ, అహింస, సత్యం, ధర్మం, శాంతిని మానవ జీవిత పరమార్థంగా బోధించిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలు నరసరావుపేటలో ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, సతీమణి డాక్టర్ చదలవాడ సుధా రాజేశ్వరి లు పాల్గొన్నారు. "ప్రేమతత్వమే మానవత్వం.. సమానత్వమే సాయి తత్వం" అని ప్రపంచానికి చాటి చెప్పిన శ్రీ సత్యసాయి బాబా విద్య, వైద్యం, ప్రజావసతి సౌకర్యాలను ఉచితంగా అందించి "సేవాభావమే దైవత్వం" అని ఆచరణలో చాటిన మహనీయుడని భక్తులు కొనియాడారు. భగవాన్ చూపిన సేవామార్గంలో నడుస్తూ ప్రజలకు అంకితమై సేవచేస్తున్న కోట్లాది మంది భక్తులే నేడు సత్యసాయి ప్రతిరూపాలుగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు భక్తులను ఆదర్శవంతమైన జీవితం గడపాలని పిలుపునిచ్చారు. శతజయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని బాబా ఆశయాలను స్మరించుకున్నారు.

## కలెక్టరేట్లో ఘనంగా బాబా జయంతోత్సవం



**గుంటూరు నవంబర్ 23 ( లక్ష్యం న్యూస్)**
శ్రీ సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలు గుంటూరు నగరంలో ఆదివారం ఘనంగా జరిగాయి. బాబా శతజయంతి ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు మండల స్థాయి నుండి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సత్య సాయి సేవా సమితి సౌజన్యంతో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా,ఎపి టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సత్య సాయి సమాజానికి దిక్సూచి అన్నారు. సత్య సాయి స్పూర్తి ప్రదాత అని పేర్కొన్నారు. విద్యా, వైద్య రంగాలతో పాటు, తాగు నీటి ప్రాజెక్టులు ఆయన ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జెసి అశుతోష్ శ్రీవాస్తవ, గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఉప్పాల జాలయ్య పార్థివదేహానికి నివాళులర్పించిన మర్రి రాజశేఖర్



**చిలకలూరిపేట నవంబర్ 23 లక్ష్యం న్యూస్**
పట్టణ వాస్తవ్యులు ఉప్పాల శ్రీనివాస రావు తండ్రి జాలయ్య గత రాత్రి స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకొన్న శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ వారి స్వగృహం వద్ద ఉన్న పార్థివ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించరు.

## ఘనంగా భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి వేడుకలు

### ప్రేమ - సేవ - సత్యం - ధర్మం - శాంతి విలువలను స్మరించుకుని సమాజసేవ చేయడమే నిజమైన ఆధ్యాత్మికత - పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీ బి.కృష్ణారావు ఐపీఎస్

**నరసరావుపేట నవంబర్ 23 (లక్ష్యం న్యూస్)**



శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలలో భాగంగా పోలీసు ప్రధాన కార్యాలయం నందు చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించిన పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపిఎస్. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్య సాయి బాబా ఉపదేశించిన "ప్రేమ - సేవ- సత్య -ధర్మ - శాంతి" విలువలను స్మరించుకుని, సమాజ సేవే నిజమైన ఆధ్యాత్మికత అని పేర్కొన్నారు. భగవాన్ సత్య సాయి బాబా బోధించిన సేవా భావం, ప్రేమ మరియు సమానత్వం వంటి సందేశాలు సమాజానికి మార్గదర్శకమని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ భగవాన్ శ్రీ సత్య సాయి బాబా బోధించిన మానవసేవే మాధవసేవ అదే సందేశాన్ని తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు, ఐపీఎస్, అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) జె వి.సంతోష్, ఆర్ఐ ఎల్. గోపీనాథ్, ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## లాంచీ స్టేషన్ 50.000 వేల రూ ఆదాయం



**విజయపురిసౌత్ : 23 నవంబర్ ( లక్ష్యం న్యూస్)**
ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జున కొండను ఆదివారం పర్యాటకులు భారీగా సందర్శించారు. లాంచీ యూనిట్ మేనేజర్ మస్తాన్ బాబు. మాట్లాడుతూ నాగసిరి,శాంతిసిరి,అగస్య లాంచీ లలో పర్యాటకులను నాగార్జున కొండ కు చేరవేసినట్లు తెలిపారు. దీనితో ఏపీ టూరిజం లాంచీలకు 50.000 వేల రూపాయల ఆదాయం సమకూరినట్లు పేర్కొన్నారు. పర్యాటకులు,విద్యార్థులు ఎపిటూరిజం లాంచీ సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట దత్తు,తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ మాజీ చైర్మన్ బింగి రామ్మూర్తి చిత్రపటానికి నివాళులర్పించిన ప్రత్తిపాటి



**చిలకలూరిపేటనవంబర్ 23 లక్ష్యం న్యూస్**
పట్టణంలోని, ఆర్యవైశ్య కళ్యాణమండపం నందు జరుగుచున్న, మునిసిపల్ మాజీ చైర్మన్ బింగి రామ్మూర్తి ప్రధమ వర్ధంతి కార్యక్రమానికి మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు హాజరై, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించరు. పట్టణానికి చెందిన ఉప్పాల జాలయ్య నిన్న రాత్రి స్వర్గస్తులైనారు. 9వ వార్డ్, జాలయ్య కాలనీ లోని వారి స్వగృహం వద్ద ఉన్న వారి పార్థివ దేహానికి మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించరు.

## ప్రేమతోనిండినసామాజికసేవతోప్రజలహృదయాల్లోనిలిచినఆధ్మాత్మికయోగిసత్యసాయి : ప్రత్తిపాటి

## సత్యసాయి శతజయంతి వేడుకల్ని కూటమి ప్రభుత్వం రాష్ట్ర పండుగగా నిర్వహించడం ఆ మహనీయునికి అందించిన చిరు గౌరవం : ప్రత్తిపాటి




**చిలకలూరిపేట నవంబర్ 23 లక్ష్యంన్యూస్**

భగవాన్ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాల వేళ ఆయన చూపిన సేవామార్గం ప్రపంచవ్యాప్తంగా కొనియాడబడటం, పాలకులకు ఆదర్శంగా నిలవడం మనకెంతో గర్వకారణమని, అనంతపురం ప్రజలకు ఉచిత తాగునీరు అందించడంతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా విద్య, వైద్యాన్ని అందించిన మహనీయుడిగా ప్రజల హృదయాల్లో నిలిచారని మాజీమంత్రి ప్రత్తిపాటి తెలిపారు. ప్రేమ, కరుణతో నిండిన సామాజిక సేవతో ప్రజల హృదయాల్లో గొప్పస్థానం సంపాదించిన ఆధ్మాత్మిక రూపంగా సత్యసాయి నిలిచారని ప్రత్తిపాటి కొనియాడారు. సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని బాబా చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి, తన సందేశం వినిపించారు. ప్రేమించడం, ప్రేమించబడటమే మానవాళికి ఇచ్చే గొప్ప గౌరవంగా తన బోధనల్ని విశ్వవ్యాప్తం చేసిన సత్యసాయిబాబా సేవల్ని ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ స్మరించుకోవాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి సూచించారు. సత్యసాయి భోధనలు విశ్వశాంతికి మార్గం చూపాయని, అలాంటి గొప్ప వ్యక్తి శతజయంతి ఉత్సవాల్ని జాతీయ, అంతర్జాతీయప్రముఖుల సమక్షంలో కూటమిప్రభుత్వం రాష్ట్రపండుగగా ఘనంగా నిర్వహించిన ఖ్యాతి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ లకే దక్కుతుందని ప్రత్తిపాటి చెప్పారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీలు హక్కులు అడిగితే చంపుతారా : హిడ్మా మరణం పై డాక్టర్ చారువాక ఆవేదన

**తెనాలి నవంబర్ 23 ,(లక్ష్యం న్యూస్, డెల్టా బ్యూరో)**
బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఈ దేశానికి అందించిన రాజ్యాంగం గొప్పదని, అటువంటి రాజ్యం లో 76 సంవత్సరాల నుండి పరిపాలిస్తూ, గిరిజనుల హక్కులు అవసరాలు పట్టించుకోకపోవడం, వాటి కోసం పోరాడిన వారిని హతమార్చడం ఎంతవరకు న్యాయమని, అంటరానితన నిర్మూలన పోరాట సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జి. చార్వకా అన్నారు. ఆదివారం ఆయన లక్ష్యం డెల్టాబ్యూరో తో టెలిఫోన్ లో మాట్లాడుతూ నెత్తికి కాస్తంత చమురు కూడా లేకుండా, బలహీనమైన దేహాలు, చిరుగు పాతల వస్త్రాలతో అత్యంత దయనీయంగా జీవిస్తున్న ఆదివాసి గిరిజనుల అభివృద్ధిని పట్టించుకోకపోవడం వల్ల, నానాటికి తీసికట్టుగా వెనకబడిపోయారని,ఆవేదన వ్యక్తం చేశారు. వారి హక్కుల కోసం పోరాడిన హిడ్మా బలైపోయిన విషయాన్ని,మన దేశంతో పాటు ప్రపంచ దేశాలు, గమనిస్తున్నాయన్నారు. గిరిజనుల హక్కుల కోసం బ్రిటిష్ వాళ్లతో పోరాడిన అల్లూరి సీతారామరాజు,ను ప్రభుత్వపరంగా గౌరవిస్తున్నారు కానీ, అవే హక్కుల కోసం పోరాడిన హిడ్మాను చంపితే సమస్యలు పరిష్కారం అవుతాయా అని ప్రశ్నించారు. ఆదివాసీల సమస్యలు పరిష్కరించి, హక్కులకు రక్షణ కల్పిస్తే, మావోయిస్టు పార్టీ ఎందుకు ఉంటుందని,ఆయన అన్నారు. మరణ సమయంలో సీతారామరాజు ఒక్క సీతారామరాజు చచ్చిపోతే 100 మంది సీతారామరాజులు పుడతారని, అన్నారని, అవే హక్కుల కోసం పోరాడిన హిడ్మాను చంపేస్తే మరింతమంది హిడ్మాలు తయారవ్వరనే గ్యారెంటీ ఏమైనా ఉందా అని అన్నారు. చంపుకుంటూ పోవడం పరిష్కారం కాదని, వారి సమస్యలు హక్కులకు పరిష్కారం చూపించాలని కోరుతూ, కొడుకా అనే



పల్లవి తో తల్లి ఆవేదనను జ్ఞాపకం చేస్తూ, పాట పాడి కన్నీటి పర్యంతమయ్యారు. సమస్యలు పరిష్కరిస్తే భారతదేశం సస్యశ్యామలంగా ఉంటుందని అన్నారు.

## వెల్ఫేర్ సెంటర్ స్థలం అభివృద్ధి చేయాలి CPI డిమాండ్



డొంక రోడ్డు కాకుమాను వారి తోటలో ఉన్న సుమారు 14.80 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని ప్రభుత్వాలు అడవిగా మార్చి నిర్లక్ష్యం చేశాయని, ఎన్నిసార్లు ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేకుండా పోయిందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీ ఇచ్చి ఇప్పటికీ సంవత్సరాలు గడుస్తున్నా హాస్పిటల్ గానీ,పార్కు గానీ నిర్మించలేదని సిపిఐ జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే గ్రంథాలయం, స్విమ్మింగ్ పూల్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సిపిఐ నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. విపరీతంగా పెరిగిపోయిన పిచ్చి చెట్ల వల్ల అడగని తలపించే విధంగా ఉన్నదని, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారిందని త్వరితగతిన అభివృద్ధి పనులు ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. ఆదివారం వెల్ఫేర్ సెంటర్ స్థలంలో సీపీఐ నాయకులు, స్థానిక ప్రజలు నిరసన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాఖ కార్యదర్శి షేక్ వలి, నగర సమితి సభ్యులు రాగం నాగరాజు, స్థానిక ప్రజలు కల్లూరి తిరుపతయ్య, మేడసాని కేశవ, కొండలు తదితరులు పాల్గొన్నారు. అభినందనలతో,ఆకిటి అరుణ్ కుమార్, నగర కార్యదర్శి,సీపీఐ గుంటూరు నగర సమితి.

## ఈ నెల 26న కార్మిక కర్షక నిరసన ర్యాలీ ని జయప్రదం చేయండి

### లేబర్ కోడ్స్ ని రద్దు చేయాలి, కార్మిక చట్టాల్ని పునరుద్ధరించాలి, రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు

**నరసరావుపేట నవంబర్ 23 (లక్ష్యం న్యూస్):**
ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నవంబర్ 26వ తేదీన కార్మిక కర్షక ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమం జరుగుతుందని దానిని అందరు పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు పిలుపునిచ్చారు చిత్రాల సెంటర్ ఆయిల్ మిల్లు వద్ద కార్మికులతో మాట్లాడుతూ నవంబర్ 26వ తేదీన ఉదయం 10 గంటలకు బస్టాండ్ దగ్గర నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ జరుగుతుందని ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు పాల్గొన్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపైన వివరిస్తారని జయప్రదం చేయాలని వారు ఈ రోజు ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి కార్య నిర్వహణ జిల్లా అధ్యక్షులు ఉప్పలపాటి రంగయ్య, ఏఐటియుసి నాయకులు శ్రీను, సిహెచ్ నాగేశ్వరావు, వెంకయ్య,



అంజిరెడ్డి, కొప్పూరు సుబ్బారావు, సాంసంగ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 26న కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4లేబర్ కోడ్ లాలను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ నిరసన విజయవంతం చేయండి

**మచిలీపట్నం నవంబర్ 23 లక్ష్యం న్యూస్**
కేంద్ర కార్మిక సంఘాలు మరియు ప్రజాసంఘాల నాయకులు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను నోటిఫై చేసి కార్మిక వ్యతిరేక, కార్పొరేట్ ప్రయోజనాలకు సిద్ధమైన తరుణంలో కార్మికుల ఐక్యతను చాటి చెప్పేలా ఈ నెల 26 తేదీ మంగళవారం చేపట్టనున్న నిరసన కార్యక్రమమునుమచిలీపట్నంలో విజయవంతం చేయాలని వివిధ ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం బుట్టాయిపేట జ్యోతిబాపూలే విజ్ఞాన కేంద్రంలో పాత్రికేయులు సమావేశంలో వారు మాట్లాడుతూ నిరసన కార్యక్రమం విజయవంతం చేయడానికి అన్ని ప్రజా సంఘాలు మద్దతుగా మద్దతు ఇవ్వడమే గాక, నిరసన కార్యక్రమమునును పూర్తిస్థాయిలో విజయవంతం చేసి కేంద్ర ప్రభుత్వం కళ్ళు తెరిపించాలని పేర్కొన్నారు. లేబర్ కోడ్ లను అమలు చేస్తున్న కేంద్రం ప్రభుత్వం వాటిని ఉపసంహరించుకునే వరకు పోరాటం ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. బీహార్ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత నాలుగు కార్మిక చట్టాలను అమల్లోకి తీసుకురావడం వెనక మోడీ క్యాబినెట్ పిరికితనం బయటపడిందన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం, మచిలీపట్నం మండల కార్యదర్శి చిరువోలు జయరావు,ఏఐటీయూసీ నాయకులు లింగం ఫిలిప్, ఐఎఫ్టీయూసీ నాయకులు జాపర్ హుస్సేన్,




పట్టణ పౌర సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి కొడాలి శర్మ, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి చీకటి రాజేశ్వరరావు, మండల కార్యదర్శి బెనర్జీ, బివిఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు ఎండి యూనస్ తదితరులు పాల్గొన్నారు.

## మాచర్ల జడ్పీ గర్ల్స్ స్కూల్ విద్యార్థులకు రాష్ట్ర స్థాయి చెకుముకి పోటీలలోఅవకాశం




**మాచర్ల నవంబర్ 23 లక్ష్యం న్యూస్**
జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు పోటీలలో మాచర్ల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ విషయం జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కేఎస్ లక్ష్మణ్ రావు వెల్లడించారు. చిలకలూరిపేటలోని సాదినేని చౌదరయ్య కళాశాలలో జరిగిన ఈ పోటీలలో పల్నాడు జిల్లా జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు కె.వి. రమణ, కార్యదర్శి చలపతిరావు, ఉపాధ్యక్షులు జేవీఎస్ ప్రసాద్, సమతా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి అయేషా సుల్తానా , సబ్జెక్ట్ రిసోర్స్ పర్సన్ మహమ్మద్ రఫీ, బాజీలు పాల్గొన్నారు. విద్యార్థుల విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉషారాణి అభినందనలు తెలిపారు.


## బిజెపి నాయకులతో కలసి ఆర్టీసీ బస్టాండ్ ను పరిశీలించిన ఆర్టీసీ చైర్మన్

**చిలకలూరిపేట నవంబర్ 23 లక్ష్యం న్యూస్**



ఆర్టీసీ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి చిలకలూరిపేట ఆర్టీసీ బస్టాండ్ లో సదుపాయాల ను బిజెపి నాయకులతో కలిసి పరిశీలించడం జరిగినది. సురేష్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ పరాకుశంశ్రీనివాసరావు, అసెంబ్లీ కన్వీనర్ తాడిపర్తి జయరామిరెడ్డి, ఉమ్మడి గుంటూరుజిల్లామాజీ అధ్యక్షులు పొట్రూ పూర్ణచంద్ర రావు, ఓ బి సి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిమూలం గురుస్వామి, నాదెండ్ల మండల మాజీ అధ్యక్షులు ఆల శివకోటిరెడ్డి తదితరులు ఉన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా సత్య సాయిబాబా శతజయంతి వేడుకలు



**మచిలీపట్నం నవంబర్ 23 లక్ష్యం న్యూస్**
జిల్లా పోలీస్ కార్యాలయంలో సత్య సాయిబాబా శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వి. విద్యా సాగర్ నాయుడు పోలీస్ అధికారులతో కలిసి సాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ సత్యసాయి బాబా బోధనలు సమాజంలో శాంతి, సేవాభావం, మానవతా విలువలను పెంపొందించాయని అన్నారు. పోలీసు వృత్తి ప్రజాసేవ అని గుర్తుచేస్తూ, అందరి కోసం ప్రేమ, కరుణ, నిస్వార్థ సేవ అనే సాయిబాబా సందేశాలను ప్రతిరోజు పనిలో అమలు చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పోలీసు అధికారులకు సిబ్బందికి మిఠాయిలు అందజేశారు.

## నేడు శిరిగిపాడులో "రైతన్న మీ కోసం



**వెల్దుర్తి : నవంబర్ 23 ( లక్ష్యం న్యూస్ )**
రైతును రాజు చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు మండల పరధిలోని శిరిగిరిపాడు గ్రామంలో రైతన్న మీ కోసం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శాసన సభ్యుల వారి కార్యాలయం ఆదివారం ఓ ప్రకటనలు పేర్కొంది. సోమవారం ఉదయం 8.30 నిమిషాలకు శిరిగిరిపాడు ఆంజనేయ స్వామి వారి దేవస్థానం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఈ కార్యక్రమాన్ని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రారంభిస్తారని వెల్లడించింది. కావున రైతులు, ప్రజలు,అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని, కార్యక్రమాన్ని జయప్రదం చేయవల్సిందిగా కోరింది.

# మంగళగిరి ప్రీమియర్ లీగ్-4 క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరణ

- నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని క్రికెట్ టోర్నమెంట్
- గెలుపొందిన విజేతలకు రూ. 3 లక్షలు, రూ. 2లక్షలు, రూ. లక్ష బహుమతులు ప్రధానం
- మంగళగిరి నియోజకవర్గానికి చెందిన వారు మాత్రమే పాల్గొనుటకు అర్హులు





**మంగళగిరి టౌన్, నవంబర్ 23 ( లక్ష్యం న్యూస్)**
జనవరి 23 తేదీన మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకోని ప్రతి ఏటా నిర్విస్తున్నట్లే ఈ ఏడాది కూడా మంగళగిరి ప్రీమియర్ లీగ్-4 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య తెలిపారు. ఈ టోర్నమెంట్ విశేషాలతో కూడిన వాల్‌పోస్టర్‌ను నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు బోగి వినోద్ ఆధ్వర్యంలో ఆదివారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో టీడీపీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావులు మాట్లాడుతూ ప్రతిభ గల క్రికెటర్లు వెలుగులోకి రావడానికి ఇలాంటి లీగ్‌లు ఉపకరిస్తాయని పేర్కొన్నారు. గత నాలుగు సంవత్సరాల నుంచి మంగళగిరిలో పెద్ద ఎత్తున ప్రీమియర్ లీగ్ పోటీలను అద్భుతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. లీగ్-4లో 120 టీమ్ లు పాల్గొనున్నట్లు చెప్పారు. మంగళగిరి నియోజకవర్గ క్రీడాకారులకు మాత్రమే అవకాశం ఉంటుందన్నారు. లోకేషన్ తేదీలు త్వరలో ప్రకటిస్తామన్నారు. ఈవెంట్ స్పాన్సర్లగా సాయి పావని కన్స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, బిజ్ 51, సోనోవిజన్, హోటల్ డి దేవ్, వీ వైబ్ ఈవెంట్స్ సంస్థలు వ్యవహరిస్తాయన్నారు. ప్రతి మ్యాచ్‌ను గోపి టీవి యూట్యూబ్ ఛానల్, వి డిజిటల్ ద్వారా ప్రత్యక్ష ప్రచారం అందించడం జరుగుతుందని చెప్పారు. ప్రీమియర్ లీగ్, సిజన్-4 పోటీలలో ప్రథమ బహుమతి కింద రూ 3 లక్షలు మంగళాద్రి డెవెలపర్స్, ద్వితీయ బహుమతి కింద రూ 2 లక్షలు మంచికలపూడి వైష్ణవి, తృతీయ బహుమతి కింద రూ. లక్ష నగదును వెలగపూడి కిషోర్ సహకారంతో బహుమతులు ప్రధానం చేస్తారన్నారు. అలాగే మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ప్రతి మ్యాచ్ కి రూ. 3 వేలు జవ్వాది కిరణ్ చందు, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ రూ. 50 వేలు వల్లభనేని భార్గవ్, బ్యాట్స్ మెన్ ఆఫ్ ది సిరీస్ రూ. 25 వేలు కాసరనేని జస్వంత్, బౌలర్ ఆఫ్ ది సిరీస్ రూ. 25 వేలు గుత్తా కిషోర్, ఫీల్డర్ ఆఫ్ ది సిరీస్ రూ. 25 తాడిబోయిన మహేష్ బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు నవంబర్ 30వ తేదీ లోపు మంగళగిరిలోని టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని వివరించారు. మరెన్ని వివరాలకు 98664 83147, 6303097355 నెంబర్లకు కాల్ చేసి టోర్నమెంట్ కు సంబంధించిన వివరాలు తెలుసుకోవచ్చన్నారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని యువకులు, క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని తెలియజేశారు. ఎంట్రీ ఫీజు లేదన్నారు. మొత్తం 15 మంది ఆధార్ కార్డు జీరాక్స్, ఓటర్ కార్డు జీరాక్స్ మరియు లేటెస్ట్ ఫోటోను మంగళగిరి నియోజకవర్గ టీడీపీ కార్యాలయములో అందజేయాలన్నారు. ప్రతి మ్యాచ్ కు గంటకు ముందు టోర్నమెంట్ ఆర్గనైజర్లకు మీ యొక్క టీమ్ మొత్తం రిపోర్ట్ చేయాలన్నారు. ఆఫీసులో సబ్మిట్ చేసిన లిస్ట్ లో ఎటువంటి మార్పులు చేయడానికి అవకాశం లేదన్నారు. ఒక జట్టులో ఉన్న క్రీడాకారుడు మరొక జట్టులో ఆడడానికి అనుమతి లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో వల్లభనేని వెంకటరావు, దాసరి కృష్ణ, కేసంనేని శ్రీ అనిత, జవ్వాది కిరణ్ చందు, ఆరుద్ర భూలక్ష్మి, బత్తుల హరిదాసు, ఎండీ ఇబ్రహీం, తాడిబోయిన భాస్కర్, మంచికలపూడి వైష్ణవి, గాజుల శ్రీనివాసరావు, వల్లభనేని భార్గవ్, అందె మురళీ, గుత్త కిషోర్, తాడిబోయిన మహేష్, కొప్పుల మధుబాబు, మన్నం అశోక్, షేక్ ఖాసీం బాబు, దేవరకొండ మహేష్, ఈపూరి జయకృష్ణ, వంగర హనుమాన్, నన్నపనేని ఉదయ్, గోలి సాయి కిరణ్, మన్యం రవి, కిరణ్ మున్నా, కోలంటి అశోక్, షేక్ నాగూర్ వలి, దాసరి హరి కృష్ణ, దాసరి సునీల్, తోట గౌరీ శంకర్, కర్రి రమేష్, పిన్నిబోయిన నరేంద్ర, షేక్ ఆరిఫ్, జాలాది సందీప్, గుడివాడ రాజేష్, గంటా దుర్గా ప్రసాద్, అబ్దుల్లా ఖాన్, బొర్రా శ్రీకాంత్, మర్రి ఏసుబాబు, కుశ్వంత్, దావులూరి అనిల్, శివరాం తదితరులు పాల్గొన్నారు.

## పలుఅభివృద్ధికార్యక్రమాలప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

## నరేంద్ర మోడీ చిత్రపటాన్నిశాసనసభ్యునికి బహుకరించిన బిజెపి నాయకులు



**యడ్లపాడు నవంబర్ 23 లక్ష్యం న్యూస్**
గ్రామంలో 44 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చేతుల మీదగా ప్రారంభోత్సవం జరిగింది ఈ సందర్భంగా మండల బిజెపికమిటీ ఆధ్వర్యంలో మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటాన్ని ఎమ్మెల్యే కు బహుకరించరు. ఎమ్మెల్యే చిత్రపటాన్ని సచివాలయంలో అలంకరించవలసినదిగా సచివాలయ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు తులాబందుల సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి దాట్ల వెంకటేశ్వరరాజు, బీజేవైఎం మండల అధ్యక్షులు మల్లా కోటేశ్వరరావు, మహిళా మోర్చా నాయకురాలు నక్క వెంకట దుర్గా, యడ్లపాటి హనుమంతు రాయుడు, పోపూరి సుబ్బారావు,నక్క నాగేశ్వరరావు, దాట్ల అనిల్ కుమార్, ఐలవరపు రామారావు, యేసు రత్నం, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నరసరావుపేట పట్టణంలో రోడ్ల పై ఎక్కడ చూసినా గుంతలే







- పట్టణంలో రోడ్లు వేయడానికి ప్రజల వద్ద నుంచి డబ్బులు వసూళ్లు చేయడం దారుణం
- కమర్షియల్ కాంప్లెక్స్ ల నుంచి చెత్తను మున్సిపాలిటీ వారే సేకరించాలి
- మున్సిపాలిటీలో తగినన్ని నిధులు ఉన్నా అభివృద్ధి కార్యక్రమాలు జరగటం లేదు
- తక్షణమే రోడ్ల పై గుంతలను పూడ్చివేసి అవసరమైన చోట కల్వర్టులను నిర్మించాలి

**నరసరావుపేట నవంబర్ 23 (లక్ష్యం న్యూస్)::**
పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నిర్వహించిన గుడ్ మార్నింగ్ నరసరావుపేట కార్యక్రమానికి ప్రజల నుంచి ఈరోజు కూడా విశేష స్పందన లభించింది ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన నరసరావుపేట పట్టణంలోని 31 వ వార్డు మరియు పాలపాడు, రామిరెడ్డి పేట కనెక్టింగ్ రోడ్డు ఏరియాలలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలోని 31 వార్డు దర్గా వద్ద నుంచి వల్లప్ప చెరువు వైపుపోయే రోడ్డు పూర్తిగా గుంతల మయమై ఉందని,వాహనాలు ప్రయాణించడానికే కాకుండా పాదాచారులకు కూడా ఈ రోడ్డుపై నడవడానికి ఎంతో ఇబ్బందికరంగా ఉందని ,అదే రోడ్డులో ఒక దూడ చనిపోయి రోడ్డుపై పడిపోవడం జరిగిందని, ఇప్పటివరకు దాన్ని అక్కడి నుంచి తీసివేసే కార్యక్రమం మున్సిపల్ అధికారులు చేయలేదు, ఆ ఏరియా అంతా దుర్గంధం వ్యాపించిందని, వల్లప్ప చెరువు నుంచి నీరు కంటిన్యూస్గా కిందకి పారుతూనే ఉంది, ఈ ప్రవాహం వల్ల అక్కడ హైవే రోడ్డు కూడా పాడైపోయిందని, హైవే రోడ్డు వద్ద ఒక అలుగు ఏర్పాటు చేసినట్లయితే వర్షాలు వచ్చినప్పుడు, నీరు ఎక్కువగా వచ్చినప్పుడు అలుగు ద్వారా బయటికి వెళ్ళిపోతున్నాయి, వల్లపచెరువులో మిగిలిన నీటిని పట్టణంలోని మంచినీటి అవసరాలకు కూడా వాడుకుంటే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, అంతేకాకుండా వల్లప్పచెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ నిర్మిస్తే పాదాచారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, గతంలో ఏదైతే నరసరావుపేట శివారు ప్రాంతాలను మున్సిపాలిటీలో కలిపామో అక్కడ చెత్తను ఎత్తివేయడానికి పారిశుద్ధ కార్మికులు ఎవరూ రావడంలేదని, తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి అక్కడి నుంచి చెత్త ఎత్తివేసే కార్యక్రమం నిర్వహించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అదేవిధంగా పాలపాడు రోడ్డు నుంచి రామిరెడ్డి పేట వైపు వెళ్లే కనెక్టింగ్ రోడ్డు వద్ద ఒకచోట నీళ్లు బ్లాక్ అయ్యాయని చెప్పి మూడు నెలల క్రితం అక్కడ రోడ్డును పగలగొట్టడం జరిగిందని ,అక్కడ రోడ్ అంతా గుంతల మయంగా ఉందని ,అటువైపు నుంచి వెళ్లే వాహనదారులు అక్కడ గుంతలు ఉన్నాయని తెలియక యాక్సిడెంట్ల పాలవడం జరుగుతుందని, తక్షణమే ఆ రోడ్డు రిపేర్ చేసి కల్వర్టు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పట్టణంలోని కమర్షియల్ కాంప్లెక్స్ ల నుంచి చెత్త ఎత్తివేయడానికి పెద్ద ఎత్తున డబ్బులు కలెక్ట్ చేస్తున్నారని తక్షణమే ఈ కార్యక్రమాన్ని నిలిపివేసి మున్సిపాలిటీ ద్వారా కమర్షియల్ కాంప్లెక్స్ ల నుంచి చెత్త ఎత్తివేయాలని అందుకుగాను మున్సిపల్ అధికారులే తక్కువ మొత్తంలో పన్ను వసూలు చేయాలని ,మున్సిపాలిటీలో అభివృద్ధికి కార్యక్రమాలు నిర్వహించటానికి సరిపడా నిధులు ఉన్నాయని అయినప్పటికిని పట్టణంలో ఒక్క పని కూడా చేసిన పాపాన పోలేదని, మున్సిపల్ కాంట్రాక్టులు చేయడానికి కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రావడంలేదని,మున్సిపాలిటీలో ఒకరిద్దరూ మాత్రమే కాంట్రాక్టులు చేయాలని అనధికారికంగా నిబంధన ఉందని అందువల్ల వాళ్ళిద్దరే టెండర్లు వేయాలని , అందువల్ల టెండర్లు వేయడానికి ఎవరు ముందుకు రావట్లేదని,నరసరావుపేట ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎక్కడో ఒకటి, రెండు చోట్ల మాత్రమే కల్వర్టులు కట్టారు తప్ప, ఇంతవరకు ఏ పని చేసినా పాపాన పోలేదని,స్థానిక ప్రకాష్ నగర్ లో రోడ్డు వేయడానికి అక్కడున్న ప్రజల నుంచి నాలుగు లక్షల రూపాయలు వసూలు చేశారని, గతంలో ఎప్పుడు మున్సిపాలిటీ అధికారులు రోడ్లు వేయడానికి ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసే కార్యక్రమం చేయలేదని, ఎందుకు ఈ రకంగా అనధికారికంగా ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రశ్నించారు. ఇది సరైన పద్ధతి కాదని,గతంలో శివారు ప్రాంతాల్లో కొంత భాగం మున్సిపాలిటీలో కలపడం జరిగిందని ,వారు మున్సిపల్ ట్యాక్స్ సైతం కడుతున్నారని,అటువంటిది వారి వద్ద నుంచి అనధికారికంగా డబ్బులు వసూలు చేసి రోడ్లు వేయటం మంచి పద్ధతి కాదని,ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ఏ రకంగా రేపు ఎన్నికలకు ప్రజల ముందుకు వస్తారని, తక్షణమే మున్సిపాలిటీ అధికారులు పట్టణ పారిశుద్ధ్యన్ని మెరుగుపరచాలని ఎక్కడైతే రోడ్లు గుంతలు పడ్డాయో అక్కడ రోడ్లు వేయాలని అనధికారికంగా ఉన్న చెత్త డంపు లను ఎత్తివేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మానవసేవే మాధవ సేవ

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**మాచర్ల ఇంచార్జ్ : నవంబర్ 23 ( లక్ష్యం న్యూస్)**
మానవసేవే మాధవసేవ అని భావించి, ఆ సిద్ధాంతంతోనే శ్రీ సత్య సాయి ట్రస్ట్ సేవలను ప్రపంచం మొత్తం కొనసాగిస్తున్నారని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. ఆదివారం మాచర్ల పట్టణం, సొసైటీ కాలనీలోని శ్రీ సత్యసాయి విద్యా విహార్ నందు శ్రీ భగవాన్ సత్యసాయి శత జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జూలకంటి హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం వేదికపై ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ.., ఎక్కడో అనంతపురం మారుమూల జన్మించి బాల్యం నుంచే ఆధ్యాత్మిక చింతనతో భగవాన్ సత్యసాయి జీవితాన్ని సాగించి ఎన్నో లక్ష పేద కుటుంబాల్లో వెలుగులు నింపారని వివరించారు. ప్రతి విద్యార్థి గొప్పగా విద్యనభ్యసించి.., ఉన్నతంగా ఎదిగి పాఠశాల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఉచితంగా విద్యా, వైద్యం, అనేక సేవా కార్యక్రమాలతో సత్యసాయి బాబా వారు నిర్మించిన ఆధునీక సామాజీక దేవాలయంలో ఎంతో మంది ఆధరణ పొందుతున్నారని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ కూటమి పార్టీ నాయకులు, సత్యసాయి ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# తుఫాను ముప్పు నేపథ్యంలో రైతన్నలు తక్షణమే అప్రమత్తం కావాలి

## ఎం ఎల్ ఏ, విప్ తంగిరాల సౌమ్య




**నందిగామ నవంబర్ 23 లక్ష్యం న్యూస్**
రాబోయే మూడు రోజుల్లో (నవంబర్ 26 నుండి) కోస్తాంధ్ర మరియు రాయలసీమ ప్రాంతాల్లో భారీ వర్షాలు, బలమైన గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినందున, పంట నష్టాన్ని నివారించడానికి ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు ముఖ్యంగా వరి రైతులు కోతలు పూర్తి చేసి ధాన్యాన్ని సురక్షితమైన ప్రదేశంలో ఉంచాలని కోరారు దయచేసి రైతులు ఎవరూ రోడ్ల మీద ధాన్యాన్ని ఆరిపోయవద్దని. మొక్కజొన్న ,పత్తి, రైతులు కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు రైతన్నలు ఎవరూ అధైర్యపడొద్దని. ప్రభుత్వ యంత్రాంగం సదా అప్రమత్తంగా ఉంటుందని. వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు అందరూ అందుబాటులో ఉండి, రైతులకు సహకరించాలని అధికారులను ఆదేశించారు. రైతులు ప్రభుత్వ అధికారుల సలహాలను, వాతావరణ శాఖ హెచ్చరికలను ఎప్పటికప్పుడు అనుసరించాలని .ఏమైనా అత్యవసర సహాయం కావాలంటే, వెంటనే స్థానిక నాయకులను అధికారులను లేదా నేరుగా శాసనసభ్యురాలు కార్యాలయాన్ని సంప్రదించవలసిందగా కోరారు.


# ఆటో బ్యాటరీల దొంగతనం కలకలం రేపింది



**యడ్లపాడు నవంబర్ 23 లక్ష్యం న్యూస్**
మండల పరిధిలోని జగ్గాపురం గ్రామంలో ఆటో బ్యాటరీల దొంగతనం కలకలం రేపింది. గ్రామంలోని పలువురు ఆటో డ్రైవర్ ల వాహనాల నుంచి బ్యాటరీలను ఎత్తుకెళ్లిన ఈ సంఘటన 21 వ తేది రాత్రి 10.15 గంటల నుంచి 22వ తేదీ ఉదయం 6.00 గంటల మధ్య చోటుచేసుకుంది. ఎస్ ఐ టి శివరామకృష్ణ తెలిపిన సమాచారం మేరకు జగ్గాపురం గ్రామానికి చెందినపోపూరి వంశీ చెందిన,యడ్లపాడు గ్రామానికి చెందిన గొట్టిపాటి రామారావు, యలమంద కృష్ణ, బండ్ల రామ్‌కుమార్, బండ్ల కొండలు, మేకల వెంకటేశ్వర్లు, బిందెల బాషా, షేక్ షబ్బర్ ల ఆటోల నుంచి మొత్తం 8 బ్యాటరీలుదొంగతనానికి గురయ్యాయని, ఈ బ్యాటరీల విలువ దాదాపు రూ.60,000గా అంచనా వేసినట్లు ఎస్ఐ టి శివరామకృష్ణ తెలిపారు.ఈ ఘటనపై బాధితుడు పోపూరి వంశీ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని నిందితులను గుర్తించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సీసీ కెమెరా ఫుటేజీలతో పాటు ఇతర కోణాల్లో విచారణ జరుపుతున్నట్లు ఎస్ ఐ టి శివరామకృష్ణ తెలిపారు.

# మాజేరు చెక్ పోస్ట్ ను ఆకస్మిక తనిఖీ చేసిన చైర్మన్ తోట కనకదుర్గ.

**చల్లపల్లి నవంబర్ 23 లక్ష్యం న్యూస్**
కొడాలి మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట కనకదుర్గ శనివారం అర్ధరాత్రి మాజేరు చెక్ పోస్ట్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. అక్కడ కొద్దిసేపు సమయం గడిపి చెక్ పోస్ట్ పనితీరును పరిశీలించారు. అంతేకాకుండా సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అక్కడ సిబ్బంది అప్రమత్తంగా ఉంటున్నది లేనిది పరిశీలించడంతోపాటు పలు సూచనలు అందించారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకూడదని అలా జరిగితే సహించేది లేదని తెలిపారు. ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వహించి అందరూ మన్ననలు పొందాలని తెలిపారు.





## సాయి మందిర్‌లో ఘనంగా వేడుకల కార్యక్రమంలో ఏ పి విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ నవంబర్ 23 లక్ష్యం న్యూస్**

స్వామివారి చిత్రపటానికి పూలమాలలు సమర్పించిన ఆమె, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భక్తులతో కలిసి అనుసరించారు. అనంతరం, భక్తులతో కలిసి కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఆధ్యాత్మిక ఉత్సాహంతో నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్వామివారి జీవిత సేవలను గుర్తుచేసుకుని, భక్తులకు ప్రేరణాత్మక మాటలు బోధించారు. "స్వామివారి మధురమైన మాటలు 'సేవ చేయండి, సేవ్ చేస్తాను' సమాజ శ్రేయస్సుకు ఎంతో ఉపయోగకరమైనవి. ఈ సందేశాలు మనల్ని మానవత్వం, సేవా భావనలతో ముందుకు నడిపిస్తాయి. సత్యసాయి సేవలు మన ప్రదేశంలో ఆధ్యాత్మికత, సామాజిక సంక్షేమానికి మార్గదర్శకాలుగా నిలుస్తాయి" అని ఆమె చెప్పారు. కార్యక్రమం ముగింపున, భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్న వితరణ కార్యక్రమంలో కూడా ఎమ్మెల్యే సౌమ్య చురుకుగా పాల్గొన్నారు. నందిగామ పట్టణంలోని గీతా మందిర్ మరియు గాంధీ సెంటర్‌లలో జరిగిన ఈ వితరణ కార్యక్రమంలో వేలాది మంది భక్తులకు అన్నం, ప్రసాదాలు పంపిణీ చేశారు. స్థానిక సాయి భక్తులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ అవకాశంలో స్వామివారి జీవిత ఆచరణలు, సేవా మార్గాల గురించి చర్చలు జరిగి, భక్తులలో ఆధ్యాత్మిక ఉత్సాహం మరింత పెరిగింది.నందిగామలో సత్యసాయి భక్తి సమాజం ఈ



వేడుకలను భవ్యంగా నిర్వహించడంతో పట్టణం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణంలో మునిగిపోయింది. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నత్వం స్థానిక ప్రజలలో మరింత ఆకర్షణ కలిగించడమే కాక, స్వామివారి సందేశాలు సమాజంలో వ్యాప్తి చెందేలా ప్రోత్సహించడం జరిగినది. కార్యక్రమంలో భగవాన్ శ్రీ సత్యసాయి సేవా కమిటీ సభ్యులు, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, భక్తులు, మహిళలు, కూటమి నేతలు, స్థానిక ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 100 సంవత్సరాల సత్యసాయిబాబా పుట్టినరోజు సందర్భంగా అన్న సమారాధన



**నందిగామ నవంబర్ 23 లక్ష్యం న్యూస్**

కేదార్నాద్ శర్మ నందిగామ ప్రధాన సెంటర్ లోఅన్నదానా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం చేయటం చాలా ఆనందం గా ఉన్నదని శర్మ మీడియా సేవ భాగ్యం కల్పించినందుస్వామి వారికీ ధన్యుడను అని అన్నారు.

## ఏ పి విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యని చింతలపాడు శ్రీ నూకేశ్వరి అమ్మవారి తిరునాళ్లకి ఆహ్వానించి న కమిటీ

**నందిగామ నియోజకవర్గం నవంబర్ 23 లక్ష్యం న్యూస్**



నియోజకవర్గం,చందర్లపాడు మండలం చింతలపాడు గ్రామంలో డిసెంబర్ 2వ తారీకు నుండి 5వ తారీఖు వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న శ్రీ నూకేశ్వరి అమ్మవారి తిరునాళ్ల మహోత్సవాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యని దేవాలయ కమిటీ సభ్యులు ఘనంగా ఆహ్వానించారు చింతలపాడు గ్రామంలో జరిగే తిరునాళ్ల వివరాలను తెలియజేస్తూ ప్రత్యేక ఆహ్వాన పత్రికను అందజేశారు. గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలిచిన శ్రీ నూకేశ్వరి అమ్మవారి తిరునాళ్లలో పాల్గొనాలని వారు కోరారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, చింతలపాడు గ్రామంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించబడుతున్న నూకేశ్వరి అమ్మవారి తిరునాళ్లు భక్తుల విశేష ఆకర్షణగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.అలాగే ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ బొందలపాటి రామలింగేశ్వర రావు, దేవాలయ చైర్మన్, పాలకవర్గ సభ్యులు, అధికారులు, కూటమి నేతలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కళాశాల బాలికల హాస్టల్ లో వాటర్ ఆర్వో ప్యూరిఫైయర్ ఫ్యాన్లు అందజేసిన సిరి సేవా సంస్కృతి ట్రస్ట్

**తెనాలి:** విద్య వినయాన్ని సమాజంలో గౌరవాన్ని ఇస్తుందని విద్యార్థిని విద్యార్థులు పట్టుదలతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం తెనాలి నియోజకవర్గ అధ్యక్షులు జొన్నాదుల వెంకటేశ్వరరావు(J.V.R) అన్నారు. ఆదివారం స్థానిక జేఎంజే కళాశాల వద్ద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బిసి కళాశాల బాలికల వసతి గృహంలో సిరిసేవా సంస్కృతి ట్రస్ట్ ఆధ్వర్యంలో లక్ష రూపాయలు విలువ చేసే వాటర్ ఆర్వో ప్యూరిఫైయర్, సీలింగ్ ఫ్యాన్లు పుస్తకాలు పెన్నులు నిత్యవసర వస్తువులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం తెనాలి నియోజకవర్గం అధ్యక్షులు జొన్నాదుల వెంకటేశ్వరరావు వాటర్ ప్యూరిఫైయర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు కృషి పట్టుదలతో విద్యలో రాణించి పదిమందికి సహాయపడే విధంగా ఉండాలని, సిరి సేవా సంస్కృతి ట్రస్ట్ సభ్యులు కూడా ఎంతో కష్టపడి విద్యను



అభ్యసించి ఒక స్థాయికి వచ్చారని, గత పది సంవత్సరాల నుండి ట్రస్టు ద్వారా సంక్షేమ హాస్టల్స్ లో విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ లో విద్యను అభ్యసించే విద్యార్థులు కూడా భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని అలాగే వారు కూడా పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించే విధంగా ఉండాలని వెంకటేశ్వరరావు కోరారు. ఈ



కార్యక్రమంలో ఆర్.నాగ రమేష్, జొన్నాదుల శివరామకృష్ణ, నందిపాటి ప్రశాంత్, గోగిరెడ్డి ప్రతాపరెడ్డి, బియ్యపు పవన్ కుమార్, జొన్నాదుల రాహుల్, గద్దం చెన్న కేశవులు, జొన్నాదులు సురేంద్రమోహన్, అద్దంకి అమరేశ్వర రావు అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ బిక్షాలు హాస్టల్ వార్డెన్ గద్దం సరోజిని విద్యార్థినిలు పాల్గొన్నారు.

## స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంగవైకల్య బాలికకు ఆర్థిక సహాయం



**మచిలీపట్నం నవంబర్ 23 లక్ష్యం న్యూస్**

మచిలీపట్నం ఇంగ్లీష్ పాలెంనకు చెందిన SK జరీనా గారి అమ్మాయి గౌసియా పుట్టడమే అంగవైకల్యంతో పుట్టినారు గత కొంతకాలంగా పాప ట్రీట్మెంట్ కోసమని గవర్నమెంట్ హాస్పిటల్ నందు ఉంటున్నారు వీరి కుటుంబ పోషణ చాలా భారంగా మారినది స్ఫూర్తి ఫౌండేషన్ ప్రెసిడెంట్ గారైనటువంటి నీలపాల ఫణి గారు వేరే వారిని పలకరించుటకు వెళ్లి అక్కడ ఈ పాపను చూడటం జరిగినది. కనుక స్ఫూర్తి ఫౌండేషన్ వారు స్పందించి వీరి కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలని నిర్ణయించి స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులను అడుగగా వెంటనే స్పందించి దాతలు ఇవ్వడం జరిగినది. ఈరోజు వీరి కుటుంబానికి Rs. 6000/- అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు మరియు గవర్నమెంట్ హాస్పిటల్ సిబ్బంది K స్వర్ణలత గారు M రజిని కుమారి గారు మరియు G లీలా వతి గారు పాల్గొనడం జరిగినది. నం ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడానికి ముందుకు వచ్చిన స్ఫూర్తి ఫౌండేషన్ వారికి గవర్నమెంట్ హాస్పిటల్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు మరియు SK జరీనా కుటుంబ సభ్యులు స్ఫూర్తి ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేసినారు.

# కళ్ల ముందు చీకటి...








### ప్రపంచ కప్ గెలిచి చరిత్ర సృష్టించిన భారత నారీమణులు..! విశాఖ బిడ్డ పంగి కరుణ కుమారి 42 పరుగుల వీరవిహారం..!

విశాఖపట్నం, నవంబర్ 23 (లక్ష్యం ప్రత్యేక ప్రతినిధి) : మనం చూసే ప్రపంచం వారికి కనిపించకపోయినా, వారి మనోనేత్రంలో మెరిసిన గెలుపు లక్ష్యం స్పష్టం. భారత అంధుల మహిళల క్రికెట్ జట్టు శ్రీలంక వేదికగా జరిగిన టీ20 వరల్డ్ కప్ ఫైనల్‌లో అద్భుత విజయాన్ని సాధించి చరిత్ర సృష్టించింది. ఫైనల్‌లో నేపాల్‌పై 7 వికెట్ల తేడాతో సునాయాస విజయాన్ని నమోదు చేసిన మన భారత నారీమణులు, దేశానికి తొలి వరల్డ్ కప్‌ను అందించారు. కేవలం 12.1 ఓవర్లలోనే లక్ష్య ఛేదన చేయడం గమనార్హం.. మొదట బ్యాటింగ్ చేసిన నేపాల్ 20 ఓవర్లలో 114 పరుగులు చేయగా, లక్ష్య ఛేదనలో మన భారత జట్టు చూపిన పట్టుదల, దూకుడు అద్భుతం. కేవలం 12.1 ఓవర్లలోనే కేవలం 3 వికెట్లు కోల్పోయి విజయాన్ని ఎగురవేసింది. ఈ చారిత్రక విజయ పయనంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఓ యువ క్రీడాకారిణి అద్భుతమైన ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించింది. ఆమే పంగి కరుణ కుమారి.

రాష్ట్రానికి గర్వకారణం : కరుణ కుమారి వీరవిహారం

విశాఖపట్నం, ప్రభుత్వ బాలికల అంధుల రెసిడెన్షియల్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న కరుణ కుమారి, ఫైనల్ మ్యాచ్‌లో భారత విజయానికి కీలకమైన 42 పరుగులు సాధించి వీరవిహారం చేసింది. అకుంఠిత దీక్షతో, ఆత్మవిశ్వాసంతో ఆమె ఆడిన ప్రతి బంతి, యావత్ రాష్ట్రానికే గర్వకారణంగా నిలిచింది.

**ప్రోత్సాహం ఫలించింది : మంత్రి డా. డోలా హర్షం**

భారత జట్టు సాధించిన ఈ గెలుపుపై రాష్ట్ర దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. "జట్టు సభ్యుల సమిష్టి కృషి, పట్టుదలతో సాధించిన ఈ విజయం అభినందనీయం. ముఖ్యంగా, విశాఖ బిడ్డ, కరుణ కుమారి 42 పరుగులతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించడం రాష్ట్రానికే గర్వకారణం" అని మంత్రి పేర్కొన్నారు. కరుణ కుమారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున క్రికెట్‌లో ప్రత్యేక శిక్షణ ఇప్పించి ప్రోత్సహించామని గుర్తుచేస్తూ, విభిన్న ప్రతిభావంతుల ప్రతిభను గుర్తించి వారికి అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తామనడానికి ఈ విజయమే నిదర్శనం అని ఆయన తెలిపారు. కరుణ కుమారికి, ఆమెకు సహకరించిన పాఠశాల సిబ్బందికి మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కళ్ల ముందు చీకటి ఉన్నా, క్రీడా మైదానంలో వెలుగులు నింపిన ఈ భారత నారీమణుల విజయం, అసాధ్యాన్ని సాధించవచ్చని నిరూపించింది.

## తోట రావులపాడు-ఏటూరు నూతన రోడ్డు పనుల పరిశీలించిన విప్ తంగిరాల సౌమ్య.



**నందిగామ నియోజకవర్గం నవంబర్ 23 లక్ష్యం న్యూస్**

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులకు ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశం చింతలపాడు గ్రామంలో ఆదివారం నాడు కూటమి నేతలతో కలిసి తోట రావులపాడు – ఏటూరు మధ్య నూతనంగా నిర్మాణం కాబడుతున్న రోడ్డు పనులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరిశీలించారు. రోడ్డు నిర్మాణం నాణ్యతతో పాటు పనుల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రోడ్డు సౌకర్యం ఎంతో కీలకమని, ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా కల్పించేందుకు ఈ రహదారి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పనులు నిర్దేశిత గడువులో పూర్తి చేసి, నాణ్యతలో ఎలాంటి లోపాలు లేకుండా చేపట్టాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.పరిశీలన కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నేతలు, అధికారులు పాల్గొని రోడ్డు పనులపై తమ అభిప్రాయాలను ఎమ్మెల్యే కి తెలియజేశారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం ఎప్పుడూ కట్టుబడి ఉందని ఎమ్మెల్యే సౌమ్య అన్నారు.

## రావి రత్నగిరికి టిడిపిలినేతలు పరామర్శ



**మోపిదేవి నవంబర్ 23 లక్ష్యం న్యూస్**

తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ సభ్యులు, ఎంపీటీసీల సంఘం జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రావి రత్నగిరి ని తెలుగుదేశం పార్టీ నేతలు పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి , మోపిదేవిలో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న రత్నగిరిని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, అవనిగడ్డ నియోజకవర్గం టిడిపి పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, దివి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు, నియోజకవర్గ టిడిపి నేతలు బొబ్బా గోవర్ధన్, మేడికొండ విజయ్, కోట సాయి, పరుచూరి దుర్గాప్రసాద్ లు రత్న గిరిని పరామర్శించారు. త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు

## పుచ్చగడ్డను స్వతంత్ర పంచాయతీగా ప్రకటించాలి బొల్లా ఫణి బాబు డిమాండ్

**చల్లపల్లి. నవంబర్ 23 లక్ష్యం న్యూస్**



లక్ష్మీపురం పంచాయతీ శివారు పుచ్చగడ్డ గ్రామాన్ని స్వతంత్ర పంచాయతీగా ప్రకటించాలని బీసీ సంఘం కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు బొల్లా ఫణిబాబు డిమాండ్ చేశారు. ఆదివారం పుచ్చగడ్డలో పర్యటించిన ఆయన చల్లపల్లిలో మాట్లాడుతూ పుచ్చగడ్డ దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు చేశారు. ముఖ్యంగా బీసీ కాలనీల అభివృద్ధి చెందలేదని, త్రాగునీటి సమస్య ఉన్నట్లు గుర్తించమన్నారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో మురుగునీరుపారుదల లేక వర్షాకాలం పల్లాప్రాంతాల్లో నీరు నిల్వ ఉండటం వలన స్థానికులు సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అంతర్గత రోడ్లు అధ్వానంగా ఉన్నాయని గ్రామస్తులు వాపోతున్నారన్నారు. చల్లపల్లి మండలంలో మేజర్ పంచాయతీ లక్ష్మీపురం శివారు పుచ్చగడ్డ నేటికీ అభివృద్ధికి నోచుకోక పోవటం బాధాకరమన్నారు. సుమారుగా 500 కుటుంబాలు కలిగిన పుచ్చగడ్డను స్వతంత్ర పంచాయతీగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ కోరారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO